# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం10 డిసెంబర్ 2024

Digital Edition


## భారీగా పతనమైన టమోటా ధర..



ప్రజా గొంతుక డెస్క్ టమోటా ధర భారీగా పతనం అయ్యింది.. దీంతో.. రైతుల్లో ఆందోళన మొదలైంది.. బహిరంగ మార్కెట్ ప్రస్తుతం కిలో 20 నుంచి 30 రూపాయల వరకు పలుకుతుండగా..ఒకేసారి భారీగా పతనమైంది.. టమోటా మార్కెట్‌కు పెట్టింది పేరైన కర్నూలు జిల్లాలోని పత్తికొండ టమోటా మార్కెట్‌లో ఈ రోజు కిలో టమోటా ధర ఒక్క రూపాయికి పడిపోయింది.. దీంతో, పెట్టుబడు, కిరాయిలు.. ఇలా ఏవీ దక్కకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.. కూలీలు, రవాణా ఖర్చులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అయితే, హైదరాబాద్ మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడంతోనే టమోటా ధర తగ్గిందంటున్నారు వ్యాపారులు.. కానీ, మద్దతు ధర లేదని రైతుల ఆవేదన చెందున్నారు.. నిన్నటి దాకా బయటి మార్కెట్ లో కిలో టమోటా రూ.30 వరకు పలికింది.. కానీ, ఉన్నట్టుండి రూపాయికి పతనం కావడంతో.. ఎంతో కష్టపడి టమోటా పండించి.. మార్కెట్‌కి చేర్చితే.. కనీసం కూలీ డబ్బులు కూడా రావడం లేదు.. టమోటాను మార్కెట్‌కి తరలించే రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ రైతులు కన్నీరు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది.కిలో టమోటా ధర రెండు రూపాయలు కూడా పలకకపోవడంతో టమోటా రైతులు ఆందోళన చెందుతున్నారు. నిన్న మొన్నటిదాకా కిలో పది రూపాయలు నుండి 20 రూపాయలు పలికిన టమోటా ధర ఒక్కసారిగా కుప్పకూలడంతో టమోటా రైతులు లబోదిబోమంటున్నారు. గత కొద్ది రోజుల కిందట జత బాక్స్ 1500 నుండి 2000 పలికిన టమోటా ధర ప్రస్తుతం జత బాక్సు50 నుండి 100 కూడా ధర లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టమోటా రైతుల దుస్థితి లాటరీ లాగా తయారయిందని కనీస రవాణా ఖర్చులు కూడా రావడంలేదని టమోటా తెంచిన కూలీలు కూడా రావడంలేదని రైతులు మండిపడుతున్నారు. హైదరాబాద్ టమోటా రావడంతో పత్తికొండ టమాటాకు ధర పలకడం లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మరో వారం రోజుల్లో టమోటా ధర లేకపోతే మార్కెట్ బంద్ పరిస్థితి ఉందని మార్కెట్ వ్యాపారులు అంటున్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన సీఎం




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంత్రులు, నేతలు, ప్రజల సమక్షంలో రేవంత్ ఆవిష్కరించారు.అనంతరం పూలు చల్లి తెలంగాణ తల్లికి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్లు, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే తెలంగాణ' ప్రదర్శించారు. ఒక జాతి వ్యక్తిత్వానికి, జాతి అస్తిత్వానికి, సాంస్కృతిక చిహ్నంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఇది ఎంతో ప్రాముఖ్యత ఉన్న విగ్రహమని ప్రభుత్వం చెబుతోంది. ప్రజాకవి, ప్రకృతి కవి అందెశ్రీ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతం రచించారని తెలిసిందే. రాష్ట్ర గీతం రచించిన అందెశ్రీని తెలంగాణ ప్రభుత్వం శాలువా కప్పి సన్మానించింది.తెలంగాణలో చిరస్థాయిలో, చరిత్రలో గుర్తుంచుకోదగ్గ రోజు నేడు అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. దశాబ్దాల కల సాకారం చేసిన సోనియా గాంధీ రాష్ట్ర ఏర్పాటుకు హోం మంత్రి చిదంబరంతో ప్రకటన చేయించిన రోజు ఇది. నేడు సోనియా గాంధీ పుట్టినరోజు. మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని చేతికి ఇస్తే 7 లక్షలకు పైగా అప్పులు చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం. ఆత్మగౌరవంతో బతకాల్సిన ప్రజలను బంధీలుగా చేసినట్లు పాలించారని ఆరోపించారు.



## క్రిస్మస్ పండగకు మూడు రోజుల సెలవులు

ప్రజా గొంతుక డెస్క్ క్రిస్మస్ పండగకు తెలంగాణ ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి.డిసెంబర్ 24 నుంచి 26 వరకు ప్రభుత్వం క్రిస్మస్ సెలవులను ప్రకటించింది. దీంతో తెలంగాణలో అన్ని స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి.

డిసెంబర్ 24న క్రిస్మస్ ఈవ్, 25న క్రిస్మస్, 26న బాక్సింగ్ డే జనరల్ హాలీడే కావడంతో వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజులు స్కూళ్లకు హాలీడేస్ ఉండనున్నాయి. కాగా, 2023లో క్రిస్మస్ వేడుకలకు తెలంగాణ ప్రభుత్వం ఐదు రోజులు సెలవులు ప్రకటించింది. డిసెంబర్ 22 నుంచి 27 వరకు సెలవులు ఇచ్చింది.

కాగా, ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ పండగను ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది క్రిస్టియన్ సోదరులు వేడుకగా జరుపుకుంటారు. క్రిస్మస్ చెట్లను అలంకరించడం, పాటలు పాడటం, కేక్‌లు పంచుకోవడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం వంటి సంప్రదాయాలు అనుసరిస్తారు.

## ఆక్రమణకు వస్తే.. లాలీపాప్‌లు తింటూ కూర్చుంటామా?:



ప్రజా గొంతుక డెస్క్ బంగ్లాదేశ్‌కు చెందిన కొందరు రాజకీయ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు.విదేశీ శక్తులు ఆక్రమణకు వస్తే.. భారతీయులేమైనా లాలీపాప్‌లు తింటూ కూర్చుంటారా? అని అన్నారు. పశ్చిమ బెంగాల్, బిహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు వ్యాఖ్యల నేపథ్యంలో దీదీ ఈ విధంగా స్పందించారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. కొందరు బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. కేంద్రం తీసుకునే ఎటువంటి నిర్ణయానికైనా పశ్చిమబెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు. ఇదే సమయంలో బంగ్లాలో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించవద్దని, సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి బంగ్లాదేశ్‌లో ఉన్నారని, ఇక్కడున్నవారు అనవసరంగా ఎటువంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు."బంగ్లాదేశ్‌లోని మైనారిటీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను మన రాష్ట్రంలోని ఇమామ్‌లు కూడా ఖండించారు. అక్కడ పరిస్థితులు దిగజారితే మన బంధువులు, మిత్రులపైనా పడుతుంది. అందుకే ఏదైనా వ్యాఖ్యానించేటప్పుడు సంయమనం పాటించండి. రాష్ట్రంలో పరిస్థితులు మరింత దిగజారకుండా ఉండేందుకు మనందరం కలిసి పనిచేయాలి" అని మమతా బెనర్జీ పేర్కొన్నారు.




ప్రజా గొంతుక డెస్క్ రీజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తదుపరి గవర్నర్‌గా రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. మల్హోత్రా, 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారి.శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం(డిసెంబర్ 10, 2024)తో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మల్హోత్రాను నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది. మల్హోత్రా ఆర్‌బీఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.



### తెలుగు తల్లి ఫ్లై ఓవర్ ను తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్‌గా మార్చాలి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు జరిగిన విషయం తెలిసిందే. అయితే శాసన మండలి సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ సచివాలయం దగ్గర మనం 17 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుంటున్నాం. దాని ముందే తెలుగు తల్లి ఫ్లై ఓవర్ అని ఉంది. దానిని దయచేసి తెలంగాణ తల్లి ఫ్లై ఓవర్ గా మార్చితే సంపూర్ణంగా ఉంటుందని తన అభిప్రాయమని చెప్పారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఎందుకంటే ఆ తల్లిని ఈరోజు ఆవిష్కరిస్తున్నాం. ఈరోజు నుంచి ఈ పేరు పెడితే బాగుంటుందని శాసనమండలిలో మంత్రి వర్యులకు చెప్పారు తీన్మార్ మల్లన్న.

# యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



ఆద్యంతం విజ్ఞానాన్ని వినోదాన్ని పంచిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ టూరిజం క్లబ్ విద్యార్థుల రామప్ప లక్నవరం క్షేత్ర పర్యటన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో, 67 విద్యార్థులు ,ఏడు ఉపాధ్యాయులు, నాలుగు సబ్ స్టాఫ్ క్షేత్ర పర్యటన నిమిత్తం రామప్ప, లక్నవరం కు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మరియు మండల కేంద్రంలోని రెండు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు వెళ్లారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ధర్మసాగర్ కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో యువ టూరిజం క్లబ్లను ఏర్పాటు చేసి తెలంగాణ దర్శిని పేరా మన రాష్ట్రంలోని వివిధ దర్శనీయ చారిత్రాత్మక ప్రాంతాల సందర్శనను ప్రోత్సహిస్తున్నందుకు ఈ క్షేత్ర పర్యటన నిర్వహించామని, దీని ద్వారా విద్యార్థులు రామప్పకు చెందిన చారిత్రక, సాంస్కృతిక, శిల్పకళా. ప్రాముఖ్యతన,తెలియ,జేపేందుకు ,కాకతీయుల పాలన అంశాలతో పాటు ,యురేస్కో ద్వారా రామప్ప ప్రపంచ వారసత్వ కట్టడం గా ఎన్నికైన విశేషాలు ,లక్నవరం సదస్సు ప్రకృతి సౌందర్యం, సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణంలో ఇంజనీరింగ్ స్కిల్స్ తెలుసుకునేలా ,బోటు షికారు ద్వారా వినోదం పొందేలా విద్యార్థులకు మేలు జరిగిందని అన్నారు .ఈ క్షేత్ర పర్యటన విజయవంతం కావడంలో ఉపాధ్యాయులు కవిత, కే సురేష్, రాజమ్మ, రామకృష్ణ, సునీత మరియు పిఎస్ సురేష్ లు వివిధ కమిటీల ద్వారా సేవలందించి విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ పెంపొందిన కృషి చేశారని ధర్మ ప్రకాష్ తెలిపారు...

# టీజీఎస్ఆర్టీసీ వినూత్న ఆలోచన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ఆర్టీసీ వినూత్న ఆలోచన చేసింది. టీజీఎస్ఆర్టీసీ దూర ప్రాంత ప్రయాణికుల కోసం పికప్ వ్యాన్లను ఏర్పాటు చేయనుంది. ఇది ఇవాళ్టి నుంచే అమలులోకి రానుంది. ఈసీఐఎల్ నుంచి ఎల్బీనగర్ వరకు మధ్య ఉన్న ప్రాంతాల నుంచి పికప్ వ్యాన్ సౌకర్యం రానుంది. విజయవాడ, విశాఖపట్టణం,కాకినాడ, తిరుపతి, ఒంగోలు,నెల్లూరు,కందుకూరు రూట్లలో వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఈ పికప్ వ్యాన్లను ఏర్పాటు చేయనున్నారు.ఈ పికప్ వ్యాన్లు ఈసీఐఎల్ కాప్ర మున్సిపల్ కాంప్లెక్స్,మౌలాలీ హెచ్బీ కాలనీ, మల్లాపూర్ బస్టాప్,హెచ్ఎంటీ నగర్, నాచారం బస్టాప్,హబ్సిగూడ బస్టాప్, ఉప్పల్ మెట్రో స్టేషన్,నాగోల్-సుప్రజ ఆసుపత్రి, ఎల్బీ నగర్ ఎల్బీటీ మార్కెట్ఈ విధంగా ముందస్తు బుకింగ్ ప్రయాణికులు ముందస్తు టికెట్లను బుక్ చేసుకునేందుకు %ఋఋ.న్రంతీ.ఎబం.అఅ% లో బుక్ చేసుకోవాలి.అలాగే సమీప ఏటీబీ ఏజెంట్ల వద్ద గానీ,ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్సుఖ్నగర్ బస్ స్టేషన్లలో సీట్లు బుక్ చేసుకోవచ్చు.ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలకు 04069440000, 04023450033 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆర్టీసీ యాజమాన్యం సూచించింది.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న మహిళ అధ్యక్షురాలు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/డిసెంబర్ 09:-





చిన్నంబావి మండల కేంద్రం లోని వాల్మీకి చౌరస్తాలో తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చిన 4కోట్ల ప్రజల కలను నిజం చేసిన సోనియాగాంధీ, జన్మదిన%శీ% సందర్భంగా మండల కేంద్రం లో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్, ఆధ్వర్యంలో సోనియా గాంధీ, చిత్రపటానికి పాల,తో అభిషేకం చేసి కేక్, కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్, మహిళ విభాగం అధ్యక్షురాలు శ్రీ లత రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారీ శ్రీనివాస్, మాట్లాడుతూ తెలంగాణా ఇచ్చిన సోనియాగాంధీ,కి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటారని సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా గిప్టుగా తెలంగాణ తల్లి, విగ్రహావిష్కరణ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్సర కాలం లోనే అనేక పథకాలు అమలు చేసి అభివృద్ధి పథంలో దూసుకుపోతు%శీ%దని అన్నారు. ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, సింగిల్ విండొ డైరెక్టర్ వెంకటస్వామి, మాజీ ఎంపిటిసి మౌలాలి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుధాకర్ నాయుడు, చింతల శ్రీను, ప్రతాప్ రెడ్డి, పెరమల్ల నరసింహ, చిన్నయ్య గౌడ్, బలగౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పరుశురాముడు, కిరణ్ గౌడ్, నరేష్, ప్రభుగౌడ్, విష్ణుగౌడ్, డీఎస్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సర్వీస్ టీం ఆధ్వర్యంలో 50,000/- రూపాయల ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక డిసెంబర్ 9నర్సంపేట




హనుమకొండ జిల్లా ఫాతిమా నగర్ , దర్గ కు చెందిన కునుమల్ల రంజిత్ కుమార్ - మమత దంపతుల కుమార్తె , అమృత పిల్లల హాస్పిటల్ హనుమకొండ లో పది రోజుల క్రితం పాప లంగ్స్ సమస్య తోనే జన్మించినదని, లంగ్స్ చికిత్స కోసం 4 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. భార్య-భర్త లు కూలి పని చేసుకుంటేనే కుటుంబ పోషణ జరుగుతుంది. ఇలాంటి సమయంలో పాప కి 4 లక్షల పెట్టి వైద్యం చేయిచలేని పరిస్థితి లో ఉన్నారని తెలుసుకున్న నేతాజి సర్విస్ టీమ్ అధ్యక్షులు మొగసాని శంకర్, ఎం.ఆర్.పి.ఎస్ అక్కంపెట్ మండల అధ్యక్షులు ముత్యాల శ్యామ్ కిరణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆల్వేస్ హెల్ప్ ఫర్ అదర్స్ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో శ్యామ్ కిరణ్, బిచ్చల బన్నీ, రంజిత్ గారి ఇంటికి వెళ్లి పాప పరిస్థితి ని తెలుసుకొని 50,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్వేస్ హెల్ప్ ఫర్ అదర్స్ ఫౌండేషన్ సభ్యులు శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ మా అన్న నేతాజి సర్విస్ టీమ్ శంకర్ గారు మాకు పాప పరిస్థితి ని వివరిస్తూ ఖచ్చితంగా సహాయాన్ని అందించాలని కోరారు. మా ఫౌండేషన్ ద్వారా దాతల సహకారంతో మేము 50,000/- రూపాయలు పాప వైద్యం కోసం అందించాము.సమస్య ఎక్కడున్నా ప్రాంతం భేదం తేడా లేకుండా ఆపదలో ఉన్న వారికి మా ఆల్వేస్ హెల్ప్ ఫర్ అదర్స్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ ద్వారా మా వంతుగా సహాయాన్ని అందించడంలో ముందుంటామని. పాప వైద్యానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము కార్యక్రమంలో నేతాజీ సర్వీసింగ్ సభ్యులు పాల్గొన్నారు

# అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియమ్మ కు పాలాభిషేకం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: డిసెంబర్:09



అనుముల మండలంలో హాలియా మున్సిపాలిటీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపే బంగారు తెలంగాణకు బాటలు వేసిన తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి,కేక్ కట్ చేశారు.వారు మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనదంగా ఉందన్నారు.ఇది చేతల ప్రభుత్వం.ఇలా గెలిచి అలా ఎన్నికల హామీల అమలు షురూ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారుదేశ సమగ్రత గురించి తన ప్రాణాలు విడిచింది ఆమె అత్త, దేశంలో ఉగ్ర వాదులను అరి కట్టే క్రమంలో తన ప్రాణాలు విడిచిన భర్త రాజీవ్ గాంధీ గారు అలాంటి కుటుంబంలోకి వచ్చిన సోనియా గాంధీ.రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా సోనియా గాంధీ గారు ప్రధాన మంత్రిపదవి చేపట్టకుండ తృణప్రాయంగా వదిలి వేసినటువంటి మహనీయురాలు అని కొనియాడారు. యూపీఏ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారు సోనియా.ఆమె నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ 2009లో సారస్వత ఎన్నికల్లో గెలిచి, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, వైస్ చైర్మన్ సలహాదారుడు పిల్లి ఆంజనేయులు, అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజహార్ మోయినీద్దీన్, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి వెంకట్ రెడ్డి, గడ్డం రమణయ్య, కోట నాగిరెడ్డి, బాబు దిన్, భానుచందర్ రెడ్డి, గుర్రం అమరేందర్ రెడ్డి,చెరుకుపల్లి ముత్యాలు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవెల్లి రంజిత్,వర్కాల మల్లారెడ్డి, గార్లపాటి గోవర్ధన్, మస్తాన్ రావు, ఆంజనేయులు,గౌస్, లింగాల మహేష్, దండెం రామ్ రెడ్డి, అనిల్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 58 ఏళ్ల తెలంగాణ ప్రజల పోరాట ఆకాంక్షలను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ

సోనియా గాంధీ 79వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్



పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి, తెలంగాణ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన రాష్ట్ర ప్రదాత,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రజా పాలనలో భాగంగా, మహిళలకు గత సంవత్సర%శీ% సోనియా గాంధీ జన్మదిన%శీ% రోజున ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసారని, రాజీవ్ ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచారని,బడుగు బలహీన వర్గాలకు ఆరు గ్యారంటీ అమలు చేస్తూ అభివృద్ధి పథంలో తెలంగాణను దిగ్విజయంగా నడిపిస్తు రెండో సంవత్సరంలో అడుగిడుతన్న సుభసందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలలో ప్రజలుపెద్దఎత్తునపాల్గొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మున్సిపాలిటీ చైర్మన్ జంగం కళ, కౌన్సిలర్ పనాస రాజు,సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్,యాకుబ్ అలీ, పలిగిరి కనకరాజు, నక్క శ్రీనివాస్, బుడిగే శ్రీనువాస్, పుల్లూరి కళ్యాణ్, లాడెన్,గోపు రాజ%శీ%,గోపతి బానేష్, మెట్ట సుధాకర్,అక్కల లచ్చన్న, బత్తుల శ్రీనివాస్,మారేపెల్లి రాజయ్య, కుమార్ గౌడ్,మాస్కం సంపత్,సంగరవి,రామస్వామి,ఉప్పులపు సురేష్, భైర మల్లేష్,బోనగిరి రవి, రామ్ సాయి, గుర్రం అనిల్, వెంకటేష్,మహిళా నాయకురాళ్లు సునీత, కమల, సృజన, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులుగా ఐలాపురం రాజశేఖర్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 (ప్రజా గొంతుక)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్,బాచుపల్లి మండలంలోని ఈనెల 07,08న జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలు లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.రెండు రోజులు జరిగిన జిల్లా మహాసభలలో 14 అంశాల పైన తీర్మానాలు ఆమోదించారు.అనంతరం నూతన కార్యదర్శివర్గం , జిల్లా కమిటీ ప్రతినిధులు ఎన్నుకోన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల నుండి ఐలాపురం రాజశేఖర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.జిల్లా కార్యదర్శి వర్గం ఏడు మంది, జిల్లా కమిటీ సభ్యులు 18 మందితో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికను బాధ్యతగా తీసుకొని ,మరింత బాధ్యత పెరిగిందని బావిస్తూ ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 14 అంశాలు ఆమోదం పొందిన తీర్మానాలపై పోరాటాల నిర్వహిస్తామని,శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, కెమికల్ నాళాలను అండర్ డ్రైనేజీ నాళాలుగా ఏర్పాటు చేయాలని జిల్లా మహాసభలలో తీర్మానాలు చేసారూరు. ఈ తీర్మానాలపై సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సోనియాగాంధీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కార్యక్రమాన్ని నిర్దేశించి వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోలేమని తెలంగాణ సమాజం సోనియాగాంధీ కి రుణపడి ఉంటుందన్నారు ఎన్ని వదుదుడుకులు ఎన్నో అవమానాలు ఎదురైనప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చి మాట నిలబెట్టుకున్న సోనియమ్మ ను తెలంగాణ ప్రజలు మరిచిపోలేరని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి గుడి చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ , కొల్లి వెంకట సుబ్బారెడ్డి, చల్లా పాపిరెడ్డి, ముప్వ వెంకటేశ్వర రెడ్డి, మహమ్మద్ అన్వర్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి , కొత్తపల్లి రత్నం , బొమ్మరే బోయిన రమేష్, మహమ్మద్ ఖలీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదటి శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, ఎన్ఎస్ఈ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, భాను, శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్ వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి రవి , రావుల రాజు, దూదిమెట్ల రాజ్, కుమార్ ,వీరభద్రయ్య, సంఘని వెంకన్న, అఫ్జల్, రామారావు, ముద్రబోయిన శ్రీకాంత్, ఇదినూరి ప్రభాకర్, కొత్త కొండ గణేష్ ,గడ్డం ఆనందం ,మోటం కిట్టు, వినయ్ ,వడ్డే సంతోష్, రమేష్ నాయక్, కుల్ల సుధాకర్, వేణు, బోల్ల శివకుమార్, కనపర్తి రమేష్, హమీద్, గుండం రాజు, వర్రె సూరయ్య, భీమన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు



## శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుక

ప్రజా గొంతిక పెబ్బేరు

పెబ్బేరు చౌరస్తాలో శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి తెలంగాణ శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా పెబ్బేరు పట్టణం సుభాష్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలను, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తుడిమేగా రెడ్డి పాల్గొని కేకున కోసి వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గౌని ప్రమోదిని మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ గంధం రాజశేఖర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ యాపర్ల రాంరెడ్డి రంజిత్ కుమార్ దయాకర్ రెడ్డి బుర్ర ముని రాముల యాదవ్ సత్యనారాయణ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో సోనియా గాంధీ జయంతి వేడుకలు

వలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అదినేత్రి. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఘనంగా జన్మదిన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య. గరిసే రవి బత్తిని లింగయ్య పబ్బు ఉపేందర్ బోస్. పలుసం సతీష్.కాసుల వెంకన్న. సురేందర్.చెరుకు శివయ్య బత్తిని నగేష్.. తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఘనంగా సోనియాగాంధీ జన్మదినం వేడుకలు

3000 బైకులతో పట్టణంలో బైక్ ర్యాలీ
కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో సోమవారం శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు.ఎమ్మెల్యే నివాసం నుండి బెల్లంపల్లి చౌరస్తా, రైల్వే స్టేషన్ రోడ్డు, మార్కెట్, ముకరం చౌరస్తా, ఓవర్ బ్రిడ్జ్ మీదిగా మంచిర్యాల ఐబీ చౌరస్తా వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించినారుఅనంతరం దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. పాల్గొన్నారు

## పోచం మైదాన్ సెంటర్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఆధ్వర్యంలో,తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియాగాంధీ యావత్తు భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత..60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన తల్లి సోనియా గాంధీ 79 జన్మదినం సందర్భంగా పోచమ్మమైదాన్ సెంటర్లో లో వద్ద కేక్ కట్ చేసి అన్నదానం మరియు పండ్లు పంపిణి చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ.ఈ కార్యక్రమం లో 25వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బస్వరాజు శిరీష-శ్రీమాన్,మాజీ కార్పొరేటర్లు తత్తెర లక్ష్మణ్,జన్ను ఆహారోన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు,జన్ను రవీ,చాగంటి శ్రీనివాస్,కరాటే ప్రభాకర్,జిల్లా యూత్ అధ్యక్షులు కొరివి పరమేష్,సిటీ యూత్ అధ్యక్షులు సలీం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మస్తాన్,జన్ను శ్యామ్,కోదాటి అనిల్,అందె సునీల్,యూత్ ప్రధాన కార్యదర్శి కుసుమ వరుణ్,మైనార్టీ నాయకులు ఎం.ఏ తాహెర్ బాయి,బండారి సదానందం,గుమ్మడి శ్యామ్,మాజీ కౌన్సిలర్ దూపం సంపత్,రామ యాదగిరి,బైరబోయిన చంద్రమౌళి, ఈసంపల్లి ప్రభాకర్,సందెల దామోదర్,గజ్జల తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో చెన్నారావుపేట మండల మహిళా కమిటీ సభ్యుల ఎన్నిక




ప్రజా గొంతుక డిసెంబర్ 9 చెన్నారావుపేట

చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ గా ముంజ లక్ష్మీ జనరల్ సెక్రటరీ గా కారుపోతుల శ్రీదేవి జాయింట్ సెక్రటరీ పింగళి రూప వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవోవరంగల్ జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ సూచన మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజ లక్ష్మీ, మహిళా జనరల్ సెక్రటరీ కారుపోతుల శ్రీదేవి, సెక్రటరీ పింగళి రూప ను నియమిస్తున్నట్లు జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ తెలిపారు.



## తిమ్మాయిపల్లి గ్రామంలో ప్రాథమిక విద్యార్థులకు టై బెల్టులు అందజేత

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల తిమ్మాయిపల్లి నందు విద్యార్థులకు టై, బెల్టులను మండల విద్యాధికారి వెంకట్, మండల అభివృద్ధి అధికారి మహేష్ బాబు చేతుల మీదుగా విద్యార్థులకు టై, బెల్టులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు టై,బెల్ట్ అందజేసిన గ్రామానికి చెందిన మాల్గస్ రవిని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి ఎప్పుడు గ్రామానికి చెందిన యువకులు ముందుండాలని సూచించడం జరిగింది. మండల అభివృద్ధి అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ ప్రాథమిక విద్య అనేది పునాది లాంటి కావున ప్రాథమిక విద్యను చక్కగా అభ్యసించాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. చిన్నతనంలో గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని విద్యార్థులకు, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మరియు నాణ్యమైన విద్య అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిములు, పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి సూచించడం జరిగింది. టై బెల్ట్ లను ప్రధానం చేసిన రవికి పాఠశాల సిబ్బంది సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామానికి చెందిన రవి,మహేష్, మల్లేష్, ఎల్లప్ప, రాములమ్మలు పాల్గొనడం జరిగింది

## వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు ఆదేశానుసారం వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూపీఏ మాజీ చైర్ పర్సన్ %ఴ% కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమములో మున్సిపల్ కౌన్సిలర్స్ సమ్మెట సుదీర్,తుమ్మల రవీందర్,జిల్లా నాయకులు ఎండి అఫ్సర్ పట్టణ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్,ఎండి అన్వర్,దుబ్బాక శివ,చీటూరి రాజు,బెజ్జం పాపారావు,ఎర్ర శ్రీకాంత్,సమ్మెట రాంబాబు,కొండేటి బాలకృష్ణ,అరెల్లి ప్రభాకర్,ఒగ్గుమల్ల రవి,ఐత సుధాకర్,కొండేటి సుధాకర్,హన్మకొండ సుధాకర్,ఎస్.కె మంజూరు,విలాసారపు వెంకట్,ఎస్.కె షబ్బీర్,మోతే వెంకటేష్,బానోత్ బిక్షపతి,పాక సుజాత,లింగం రజిత రెడ్డి,కొండేటి మధుకర్,రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు....



## మాదిగ విద్యార్థుల ఉమ్మడి జిల్లా మహాసభ ను విజయవంతం చేయాలి

తోకలా చిరంజీవి మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

కాకతీయ యూనివర్సిటీ లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తోకలా చిరంజీవి మాదిగ మాట్లాడుతూ...ఈ నెల 20వ తేదీన జరగబోయే మాదిగ విద్యార్థుల ఉమ్మడి జిల్లా మహాసభ ను విజయవంతం చేయాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నారు.ఉమ్మడి జిల్లా మహాసభ ను విజయవంతం చేయడానికి పలు అంశాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేయూ ఇంచార్జి వడ్డేపల్లి మధు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ భూపాలపల్లి నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ,కేయూ నాయకులు రమేష్ మాదిగ,ఉమేష్ మాదిగ,అడ్డూరి గణేష్ మాదిగ,అరవింద్ మాదిగ,మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
మంగళవారం10 డిసెంబర్ 2024

## 41 వ డివిజన్ శంభునిపేట జంక్షన్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ తూర్పు నియోజకవర్గం అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ కొండా సుస్మిత పటేల్ ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ యావత్తు భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత..60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన తల్లి సోనియా గాంధీ 79 జన్మదినం సందర్భంగా శంభునిపేట జంక్షన్ వద్ద కేక్ కట్ చేసి మరియు పండ్లు పంపిణి చేసిన కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కలకోట్ల రమేష్,ఈదుల బిక్షపతి,కలకోట్ల,బెనర్జీ,సానమాల సత్య నారాయణ,ఈదుల రమేష్,రుకమెని చారీ,అనిల్,బషీర్,మంద మోహన్,గాదే నవీన్,వేల్పుగొండ కుమార్,ఈదుల అన్వేష్,వనం వేణు,మాచర్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం డివిజన్ లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 (ప్రజా గొంతుక)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామరం 125 డివిజన్ లో 'ప్రజా పాలన విజయోత్సవాల వేడుకలు కంటెస్టడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి.ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి కూన శ్రీనివాస్ గౌడ్ వివరించారు. అనంతరం సోనియాగాంధీ 79వ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో అభివృద్ధి పథంలో నడుస్తోందని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సరంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ చేస్తుందని కూన శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ బుచ్చిరెడ్డి, డాన్ శీను రవి నారాయణ రెడ్డి నగర్ వైస్ ప్రెసిడెంట్ , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, రవి నారాయణ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి పున్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, రషీద్ బేగ్, ఐలయ్య గౌడ్, యాం సాగర్ ,తోఫిక్, జహంగీర్, పూలమ్మ, పద్మ, లాల్ మహమ్మద్, కృష్ణ యాదవ్, శ్యామల,గుమస్తా మధుసూదన్, చాంద్ భాషా, బండి శ్రీనివాస్ గౌడ్, గంగారాం, కాజా భాయ్ , షాకీర్, మల్లం శ్రీను, శివ నాయక్, సతీష్, మల్లారెడ్డి, ఈగ ఆంజనేయులు, అరుణ్ కుమార్, లింగం యాదవ్, వెంకటేష్ యాదవ్, భూషణం గౌడ్, రాధిక, కల్పనా రెడ్డి, సంతోష్, రాజి రెడ్డి, చక్రి, రాజేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్ గౌడ్ సల్మాన్, చోటు, పులి సందీప్, నరేష్ గౌడ్, సంతోష్ తదిత రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## వేలేరు గ్రామంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపే బంగారు తెలంగాణకు బాటలు వేసిన తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజానీకం తరుపున ఆ తల్లికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలువేలేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీగ్రామశాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్ల పంపిణీ అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందదంగా ఉందన్నారు 60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుర్రు సంపత్ జిల్లా నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి , వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యుడు జోడుముంతల సంపత్,అక్కల శంకర్, కనుకం, రాజయ్య, జోగు మల్లయ్య, దండ చంద్ర, రెడ్డి, ఎర్రోళ్ల మల్లయ్య, జుర్రు మల్లేశం, గొల్లకృష్ణం పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపతి రమేష్, కనుపర్తి సంపత్, జెట్టి, అరవింద్,మాజీ సర్పంచ్ రాజమల్లయ్య,శాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కూరపాటి శంకర్, కమ్మరి పేట గ్రామ శాఖ అధ్యక్షులు జరుపుల రమేష్,గజ్జెల్లి రమేష్, మూడపు రాజు,రఫీ,ఆరిఫ్,యాకుబ్ పాషా, కూరపాటి శ్రీకాంత్, మూడపు రాజు ,లింగయ్య,మల్లేష్, గుండు శంకర్,గుండు సాంబరాజు, రాజు, రమేష్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సీఎల్పీ నేతు కుందూరు జానారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జునసాగర్ నియోజకవర్గం: డిసెంబర్: 09

నల్లగొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలంలో...కొరివేనిగూడెం గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి లక్ష్మారెడ్డి- గీత ఏకైక పుత్రుడు దత్త సాయి రెడ్డి- కోమల్ యొక్క రథం మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన....మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మరియుఈకార్యక్రమంలో మేరెడ్డి వెంకట నరసింహారెడ్డి, గార్లపాటి పండిత్ రెడ్డి, పసునూరి కిరణ్ రెడ్డి, గంట నరేష్ రెడ్డి, అంజి, నరసింహ, కొండల్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల తల రాత, 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినం. అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు మాట్లాడుతూ రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం సందర్భంగా టపాసులు పేల్చి,కేక్ కట్ చేసి, స్వీట్లు పంపించడం జరిగింది. సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగింది.ఎన్ని అడ్డంకులు వచ్చినా, రాజకీయంగా ఇంకొక ప్రాంతంలో మనుగడ ప్రశ్నర్థకమైన, ఆలోచించలేదు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను, 60 యేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మన తెలంగాణ ప్రదాయిని సోనియా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అలాగే తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్న ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందని రామారావు అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే



ప్రజా గొంతుక ప్రతినిధి దుమ్ముగూడెం:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందాన ఉందని తెలుగుదేశం పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొమరం దామోదరావు అన్నారు. హామీల వర్షం కురిపిస్తూ ఇటు ప్రజలను, అటు రైతులను ఆశల పల్లకిలో ఊపుతుందే తప్ప నిర్ణయాల అమలు తీరు సరిగా లేదని విమర్శించారు. పంట బీమా, సన్నాళకు ప్రోత్సాహకం, పంటలకు బోనస్, పండ్ల తోటల పెంపకం లాంటి పథకాలు ఏజెన్సీ ప్రాంతాల్లో కంటికి కనిపించడం లేదని, రైతు ప్రభుత్వం అంటూనే మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మరుగున పడ్డాయని, గుర్రాలబైలు, మహదేవపురం, లింగాపురం లాంటి గిరిజన గ్రామాల్లో లిఫ్టులు మూలనపడ్డాయని వీటి కోసం ఆలోచించే నాయకులే కరువయ్యారని అన్నారు. అదేవిధంగా రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు 7500 రూపాయలను ప్రతి రైతుకు అందజేస్తామని ఎన్నికల హామీగా ప్రకటించి ఇంతవరకు రైతు భరోసా పథకం అమలు కాకపోగా, రైతు భరోసా పథకం మళ్లీ రబీ కి, సంక్రాంతి పండగ కంటే ముందు ఇస్తామని చెప్పి మళ్లీ ఇప్పుడు సంక్రాంతి పండుగ తర్వాత అంటూ వాయిదాలు వేస్తూ రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి పండుగకు ముందే రెండు వాయిదాల నగదు చెల్లింపులు ఎకరాకు 15 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమచేసి రవి పంటల ఖర్చులకు చేయూతనందించాలని డిమాండ్ చేశారు.

## 3వ డివిజన్ పైడిపల్లి ఫస్ట్ బస్ స్టాప్ జంక్షన్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిబా అనిల్ కుమార్(చిట్టి)ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ యావత్తు భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత..60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన తల్లి సోనియా గాంధీ 79 జన్మదినం సందర్భంగా పైడిపల్లి స్థూపాల వద్ద కేక్ కట్ చేసి మరియు పండ్లు పంపిణి చేసిన కార్పొరేటర్ జన్ను షిబా అనిల్ కుమార్(చిట్టి).ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హనుమకొండ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్,గ్రామ అధ్యక్షుడు బోయిని ఐలయ్య,ఉపాధ్యక్షుడు జన్ను యుగంధర్,జన్ను అభిషేకం,జన్ను అరుణాకర్,జన్ను అనిల్,యూత్ అధ్యక్షుడు రాము,యూత్ నాయకుడు వీర రవి,మాస్ తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండల కేంద్రంలోని సోనియా గాంధీ జన్మదిన

### వేడుకలు ఘనంగా నిర్వహించారు



ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ డిసెంబర్ 9

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రములో తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి పుట్టినరోజు సంబరాలు చేసుకున్నారు గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జితేందర్ రెడ్డి, గండీడ్ పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తెలంగాణ దేవత అని ఆమెకు మన తెలంగాణ ప్రజలు, ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని శ్రీమతి సోనియా గాంధీ దయ వల్ల ఆమె పుట్టిన రోజు న,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొటాల చిన్నయ్య, సుదర్శన్ రావు, మాజీ ఎంపీటీసీ బాలయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్య నాయక్, చెన్నారెడ్డి, పులిందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,తిరుపతయ్య, భగవంతు రెడ్డి దస్తయ్య, మన్యపు రెడ్డి, మోహన్ రెడ్డి, పసుపుల శ్రీనివాస్,,వెంకటేష్,, శరణప్ప, చాకలి నందు,, లక్ష్మారెడ్డి, రామకృష్ణారెడ్డి,మోహన్ రెడ్డి, మల్కయ్య. తదితరులు పాల్గొన్నారు

# గొర్రెకుంట లో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని ఈరోజు పరకాల శాసనసభ్యులు సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కోమురారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ల్యాదల్ల సంపత్ అధ్వర్యంలో ఉదయం 10:00 గంటలకు 15 వ డివిజన్ గొర్రెకుంట అంబేద్కర్ సెంటర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు కేక్ కట్ మరియు పండ్ల పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కోమురారెడ్డి,గొర్రెకుంట గ్రామ అధ్యక్షులు ల్యాదల్ల సంపత్,గొర్రెకుంట మాజీ సర్పంచ్ జన్ను రేణుక,గొర్రెకుంట మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్,మండల సమాఖ్య మాజీ అధ్యక్షురాలు బుర్ర కవిత,పాలకుర్తి సంపత్,15 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఏలగొండ ప్రవీణ్,బైరపాక ప్రేమ్ సాగర్,కటుకూరి సారయ్య,కటుకూరి రవి,కందుల రమేష్, కోట అద్భుతరావు,నమిండ్ల క్లిమెంట్ ,కోగిల డెబోర,ఎలగొండ ప్రభావతి,జన్ను నర్సయ్య,గుడిపాక సంజీవ,ఇంద ఆరోగ్యం,బిఎస్ రాజు,యాధలక్ష్మి,సుగుణ,ల్యాదల్ల సాలోమొన్,గ్రామ యూత్ అధ్యక్షుడు జెల్లా రాజ్ కుమార్,మార ప్రవీణ్,15వ డివిజన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శరత్ చంద్ర సిరిమిల్ల మొదలగువారు పాల్గొన్నారు.

# గంగారం మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తల్లి సోనియమ్మ గారి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి,శుభాకాంక్షలు తెలియజేసిన మండల నాయకులు మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు ఆధ్వర్యంలో వేడుక ప్రజా గొంతుక/ న్యూస్/ గంగారం

తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు-శ్రీమతి.%ణతీ%,, దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు, ములుగు (నియోజకవర్గ) జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ గారి సూచనలమేరకుఈరోజు గంగారం మండల కేంద్రంలో తల్లి సోనియమ్మ గారి 78వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూఈరోజు మనం సంబరాలు జరుపుకుంటున్నాం అంటే ఇది తెలంగాణ ప్రదాత అయినా సోనియా గాంధీ గారి వల్లనే,మనం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకుని సంబరాలు జరుకుంటున్నాము.60 ఏండ్ల నాటి కలను సహకరంచేసి,ఎంతో మంది ఆత్మ బలిదానాలకు నిదర్శనంగా తెలంగాణను ప్రకటించారు.అలాగే,ఎన్నో పథకాలను ఏర్పాటుచేసి,పేదవారికి ఉపాధిహామీ పథకాలను అందించారు.



# గాజులరామారంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 (ప్రజా గొంతుక )

ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కేకేసి వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు పారిశుధ్య కార్మికుల చీరల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం కేక్ కటింగ్ లో పాల్గొని పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.అవిజె జేమ్స్ , డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, పండరి రావు , సంతోష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వర్, బాల్ రెడ్డి, అజయ్, నరేందర్ రెడ్డి, వేణు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, బుచ్చి రెడ్డి, అనిల్ రెడ్డి, రహీమ్ , ఖలీమ్, గఫ్ఫార్ , అనిల్ , అరుణ్ ,మహిళ కాంగ్రెస్ నాయకురాలు లలిత , ఫారీన్ ఖాన్ , శ్యామల , శ్రీలత, శైలజ, శరధ, వెంకటలక్ష్మి, లతా, అశ్విని కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని సన్మానించిన ముహమ్మద్ నసీర్ ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో త్యాగధనుల గాంధీ నెహ్రూ కుటుంబంలో ఒకరైన కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు,తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ మాట్లాడుతూ 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి నాలుగు సార్లు అధినేత్రిగా ఎన్నికై, అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన నాయకురాలుగా నిలిచారని, యూపీఏ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారని, ఆరు సార్లు ఎంపీ గా, 15 ఏళ్ళు అధ్యక్షురాలుగా ఉన్నత సేవలు అందించారని, సమసమాజ స్థాపన, సామాజిక సమైక్యత కోసం కృషి చేశారని, తెలంగాణ ఏర్పాటు అనేది సోనియా గాంధీ వల్లే జరిగిందని అన్నారు.. యూత్ కాంగ్రెస్ కు సంబంధించి నూతనంగా ఎన్నికైన కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఉపాధ్యక్షులు ముక్కెర రాజేశ్, ఎండి రిజ్వాన్ పాషా, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు కరిపెల్లి అజయ్ రెడ్డి,కాశిరెడ్డి వెంకటరెడ్డిలకు శాలువలతో సత్కరించారు..యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని నూతన కమిటీని కోరడం జరిగింది.పార్టీ కష్ట కాలంలో ఎన్నో అవమానాలు, అక్రమ అరెస్ట్ లు,కష్ట నష్టాలను ఎదుర్కొని నిలబడి,జువ్వాడి సోదరుల నాయకత్వం బలపరచి, పార్టీకి సేవలను అందించిన నాయకులలో ఒకరైన కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపి,శాలువతో సత్కరించారు.. ఈ సందర్భంగా ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ యుపిఎ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన సోనియాగాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి లో ముందుకు వెళ్లిందని, సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పాటు అయిందని అన్నారు. అదే విధంగా నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ కమిటీకి శు భాకాంక్షలు తెలిపి, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించి, పార్టీ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు నేను చేసిన సేవలను గుర్తించి, సన్మానం చేసిన మహామ్మద్ నసీర్ తో పాటు వెంకటాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బర్కము చిట్టి బాబు, కోరుట్ల మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నబి,మాజీ ఉప సర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బర్కము నర్సయ్య,బూత్ ఎన్రోలర్ బర్కము రాజేందర్, కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్,రాసత్ పాషా, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్లు పిట్టల రమేష్, నూతీపెల్లి మధు, కాంగ్రెస్ నాయకులు ధ్యావనపల్లి గోపి, కట్ట వెంకటేశం, జైన్,రాజ్ కుమార్, పిట్టల శ్రీధర్, కుమ్మరి గంగా రెడ్డి,నజిర్,అలీఫ్, కిరణ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు సాధిక్, ధ్యాగ శ్రీనివాస్, పిట్టల రాకేష్, ఓరూగంటి రాజు, మహామ్మద్ నసీర్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మారుపు అనేది రావాలి.ట్రాన్స్ జెండర్ లకు సైబర్ సెక్యురిటి డిజిటల్ మీడియా అవగాహన సదస్సు

బాలవికాస లో మాడ్రన్ అవేర్ నెస్ సొసైటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ లకు సైబర్ సెక్యురిటిడిజిటల్ మీడియా అవగాహన కార్యక్రమం ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

ఈ సందర్భంగా సైబర్ క్రైం ఏ.సి.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లకు చట్టపరమైన గుర్తింపు హక్కు,సమాన అవకాశాలు మరియు ఉపాధిలో వివక్షత లేని హక్కు,గృహ ప్రవేశం,విద్యలో సమానత్వం,ఉంటుందని మరియు వారిపై ఎలాంటి వివక్ష లేకుండా వారు సమాజంలో అన్ని అభివృద్ధి ఫలాలు పొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు.సామాజిక వేత్త %డ% ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ అడ్వైజర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ వ్యవస్థలో మారుపు అనేది రావాలి,గతంలో కంటే ఇప్పుడు ట్రాన్స్ జెండర్లకు రాష్ట్ర ప్రభుత్వం వారికీ అవకాశాలను కల్పించడం జరిగింది.మొన్నటికి మొన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు ట్రాన్స్ జెండార్లను హోం గార్డ్ గా నియమించడం జరిగింది. ఇలాంటి మరెన్నో అవకాశాలు ఈ రాష్ట్రప్రభుత్వం కల్పించాబోతుంది. ఇంలంటే సమూల మార్పులు జరిగేం క్రమంలో మీరు ఈ బెగ్గింగ్ విధానాన్ని విడిచి పెట్టి మీకు సమాజంలో ఒకే పేరు తెచ్చుకోవాదానికి ప్రయతిన్చాలై.అతి త్వరలో ప్రతి నియోజకవర్గంలో శాసన సభ్యులను కలిసి నియోజకవర్గంలో ఎంతమంది ట్రాన్స్ జెండార్లు ఉన్నారు వారికీ ఏం వసతులు కావాలో తెలుసుకుందామని అన్నారు.ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ స్టేట్ ప్రెసిడెంట్ లైలా మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి సమాన హక్కులు ఉంటాయని మన రాజ్యాంగం మనకు చెబుతోంది.ఇక్కద వ్యక్తి అనే పదం ఆడ మగకు మాత్రమే కాదని ట్రాన్స్ జెండర్లకు వర్తిస్తుందని,దేశంలో ప్రతి ఒకరికి ఉపాది విద్యా ఆరోగ్య సంరక్షనతో పాటు అన్ని పౌర హక్కులు ఉంటాయని.కాబట్టి ఈ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా పలక వర్గ సభ్యుౖ బిళ్ళ రమణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రంజిత,ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.



# సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కోరుట్ల మండల యూత్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అలాగే రోగులకు పండ్ల పంపిణి చేసారు. అనంతరం ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం 60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, మన దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. సోనియా గాంధీకి మరొక్కసారి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ,కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమల్ల సత్యనారాయణ, మాజీ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, మహమ్మద్ రిజ్వాన్ పాషా,యూత్ కాంగ్రెస్ నాయకులు సరికెళ్ళ నరేష్, మహమ్మద్ నసీర్, ఇంద్రాల అశోక్,రియాజ్,ఎడ్ల రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా దేవేందర్ గురుస్వామి 18వ మహా పడిపూజ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 09 (ప్రజా గొంతుక)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో దేవేందర్ గుప్తా గురుస్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కలిశాభిషేకం పుష్పాలతో ఆశీర్వదించిన గురు స్వాములు... నంబూద్రి శ్రీకాంత్ గురు స్వామి.. డిప్యూటీ మేయర్.....శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ , అభిషేకాలు కుంకుమార్చన పుష్పాలతో భజనలతో దేవేందర్ గురుస్వామి 18 మహా పడి పూజ నిజాంపేట్ శ్రీ శక్తి నివాస్అపార్ట్మెంట్ అపార్ట్మెంట్లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ అయ్యప్ప స్వాములు భక్తితో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. 18వ పడిపూజ కార్యక్రమానికి నంబూద్రి శ్రీకాంత్ గురు స్వామి హాజరై స్వామివారి ఆశీర్వాదం అందించి స్వామివారి కలశం తీర్థంతో పూజ గురుస్వామి రవి గురుస్వామి కలిసి 18వ పడి పూజ చేసుకున్న దేవేందర్ గురుస్వామికి మంత్ర దండము పుష్పాలతో ప్రత్యేకంగా స్వామివారి ఉపదేశంతో పూజలు చేశారు. డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆస్కాని మారుతి సాగర్. కోఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, దామర జగదీష్ గుప్తా, అనిల్ ,తలారిసాయి.. అయ్యప్ప స్వాములు పాల్గొని 18వ పడి పూజ గురుస్వామి దేవేందర్ స్వామి కి స్వామి వారి ఆశీర్వాదం అందించి పుష్పలతో అభినందించారు. గురు స్వాములు శ్రీశైలం గురు స్వామి,జగన్ గురుస్వామి, మనోహర్ గురుస్వామి, రాజు గురుస్వామి, సతీష్ గురుస్వామి, కన్య స్వాములు, కత్తి గంట గదా గురు స్వాములు సివిల్ భక్తులు పూజలు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# మోహన్ బాబు.. మనోజ్ మధ్య గొడవ..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




హైదరాబాద్ మంచు ఫ్యామిలీ ఆస్తి పంచాయతీ లో మంచు మనోజ్ స్టేట్మెంట్ ను పోలీసులు రికార్డు చేయనున్నారు. అనుచరుడితో తన తండ్రి మోహన్ బాబు దాడి చేయించారని మనోజ్ ఆరోపిస్తున్నారు. సినీ నటుడు మంచు మోహన్‌బాబుకు ఆయన చిన్న కొడుకు మనోజ్‌కు మధ్య ఆస్తుల పంపకాల విషయంలో గొడవ జరిగినట్లు మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ విషయం సినీ ఇండస్ట్రీతో పాటు. అభిమానుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పహాడీ షరీఫ్ పరిధిలోని మోహన్‌బాబు ఇంట్లో ఆస్తుల పంపిణీ జరుగుతున్న క్రమంలో స్కూలుకు సంబంధించిన వాటాల్లో విభేదాలు తలెత్తి మోహన్‌బాబు అనుచరులు వినయ్ ఇతర బౌన్సర్లు మనోజ్‌పై, ఆయన భార్య మౌనికపై దాడికి పాల్పడి గాయపరిచినట్లు. గాయాలతోనే మనోజ్ తన భార్యతో కలసి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ విషయమై మహేశ్వరం డీసీపీని సంప్రదించగా డయల్-100కు కాల్ వచ్చిందని, వ్యక్తిగతంగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా. కాలుకు గాయం అయిన మంచు మనోజ్ తన భార్య మౌనికతో కలసి బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చారు. తండ్రితో జరిగిన గొడవ విషయమై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా. మనోజ్, మౌనిక మాట్లాడటానికి నిరాకరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

నూతనంగా గెలిచిన యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మాన సభలో కొమిరెడ్డి కరంచంద్,విజయ ఆజాద్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన జగిత్యాల జిల్లా, కోరుట్ల నియోజకవర్గ నాయకులను సోమవారము రోజున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ ఆధ్వర్యంలో మెట్పల్లిలోని తమ నివాస పార్టీ కార్యాలయంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరంచంద్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గెలిచిన అభ్యర్థులు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా తమను ప్రోత్సహిస్తూ తమ గెలుపుకు కారణమైన కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి రాంచందర్ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, ఎర్రోళ్ల హన్మాండ్లు, యం.డి. రైస్,అల్లూరి గంగారెడ్డి, సూరబి అశోక్,ఖాజా అజీమ్,బోయిని హన్మాండ్లు,షేర్ భరత్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హాలియాలో ధర్మసమాజ్ పార్టీ ధర్మ పోరాటం రిలే నిరాహార దీక్ష

అనుముల మండల అధ్యక్షుడు ౦-మామిడి రవి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :హాలియా: డిసెంబర్: 09



హాలియాలో రిలే నిరాహార దీక్ష ధర్మసమాజ్ పార్టీ ధర్మ పోరాటం అనుముల మండల అధ్యక్షుడు మామిడి రవి ఆధ్వర్యంలో ప్రజలందరికి పేద మధ్య తరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ఈ బీసీ సి ప్రజలకు విద్యా , వైద్యం ,ఉపాధి , భూమి , ఇల్లు సాధనకై రిలే నిరాహార దీక్షను నిర్వహించడం జరిగింది గతంలో అన్ని మండల కేంద్రాల్లో అన్ని జిల్లా కేంద్రాలలో రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది అప్పటికి ఎలాంటి స్పందన రాలేదు కనుక మళ్లీ రిలే నిరాహార దీక్షలు చేస్తూ ఈ ప్రభుత్వం ముందు ఐదు డిమాండ్స్ ని ఉంచడం జరిగింది (1) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి ప్రతి గ్రామంలో అత్యాధునికమైన స్కూలు %ఉ% కాలేజీ నిర్మించాలి (2) ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలి ప్రతి గ్రామంలో అధునిక హాస్పిటల్ కట్టించాలి(3) ప్రజలందరికీ చేసుకోవడానికి వారి వారి అర్హతలను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలి (4) అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం భూమిని ఇవ్వాలి (5) ఇల్లు లేని వారందరి గుర్తించి వారికి 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి. మండల కమిటీ సభ్యులు గోవర్ధన్ వంశీ శివశంకర్ లక్ష్మణ్ నాగరాజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:





సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని,ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని,వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు,ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముచ్చర్ల మల్లేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం,రిజిస్టర్ 1,రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా,స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్,రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ గారి 79వ జన్మదిన వేడుకలు

తెలంగాణ తల్లి అంటే వజ్రాలు, వైడుర్యాలు, అలంకరణ కాదు

గోపాల్ పేట:



మండల కేంద్రంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారి 79వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించి సోనియా గాంధీ గారి చిత్రపటానికి పాలాభిషేఖం చేసారు. వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 అంటే సోనియా గాంధీ గారి జన్మదిన వేడుక మాత్రమే కాదని గత ముఖ్యమంత్రి వాళ్ళ కుటుంబం సోనియా గాంధీ గారి కాళ్ళ మీద పడి మొక్కిన రోజని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి గురించి మాట్లాడుతున్నారని వజ్రాలు, వైడూర్యాలు, అలంకరానే తెలంగాణ తల్లిగా టిఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారన్నాని అలంకరణ కాదు ఆత్మ గౌరవం, వజ్రాలు వైడూర్యాలు కాదు తెలంగాణ గడ్డ అంటే పోరాటాల గడ్డ, ఉద్యమ గడ్డ, ఉద్యమ స్ఫూర్తితో నిండిన ఈ గడ్డను ఆ స్ఫూర్తితోనే ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సచివాలయంలో నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ నాయకుల పరిపాలనలో ఏనాడు తెలంగాణ తల్లి గురించి మాట్లాడని పట్టించుకోని నాయకులు ఈరోజు మాట్లాడుతున్నారని ఆనాడు సోనియా గాంధీ గారు యావత్ తెలంగాణ ప్రజల బాగు కోసం ఉద్యోగ, ఉపాధి కోసం తెలంగాణ ఇస్తే కల్వకుంట్ల కుటుంబం మాత్రమే రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగాలు పొంది తెలంగాణ సంపదను దోచుకుని తెలంగాణ తల్లి విగ్రహానికి మాత్రమే వజ్రాలు వైడూర్యాలు అలంకరణ చేసి తెలంగాణ అంతా బంగారు తెలంగాణగా చేసినట్టుగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ ప్రవీన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్, మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, మండల రైతు సంఘం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శశికాంత్, టౌన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు పార్థసారధి, పుల్లయ్య, హొటల్ శ్రీను, మాజీ ఎంపీటీసీ శేఖర్, ధన్వాడ నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్9)


సూర్యాపేట:





తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో ఏఐసిసి మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, యూపీఏ మాజీ చైర్ పర్సన్ సోనియాగాంధీ కీలక భూమిక పోషించిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కొనసాగుతున్న తెలంగాణ ఉద్యమాన్ని గుర్తించి మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చి రాష్ట్రాన్ని సిద్ధింప చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కిందని అన్నారు. దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు గాంధీ కుటుంబ పై అవాకులు చవాకులు పేల్చడం హాస్యాస్పదమని విమర్శించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ను విస్మరించారని ఆక్షేపించారు. ఏడాది పాలనను విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన హామీల అమలు దిశగా రెట్టించిన వేగంతో రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు గండూరి రాధిక రమేష్, పోలగాని కవిత బాలు గౌడ్, వేములకొండ పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంచల శ్రీనివాస్, నాగుల వాసు, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, పంతంగి దశరధ,అస్ రర్, నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు చింత వెంకన్న, మహిళా కాంగ్రెస్ నాయకురాలు దివ్య, ఎన్ఎస్ యుఐ అసెంబ్లీ కన్వీనర్ బంధం విష్ణు నాని, చింత నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సెక్షన్ సమావేశాలను సందర్శించడానికి వెళ్లిన రాష్ట్ర నాయకులు వేణు యాదవ్



ప్రజాగొంతుక,ఢిల్లీ లో సోమవారం రోజున పార్లమెంటు సెక్షన్ సమావేశాలను సందర్శించడానికి వెళ్లిన రాష్ట్ర యువ నాయకులు వేణు యాదవ్. అనంతరం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అక్రమాలపై చర్చించడం జరిగింది.




## సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..

తమ సమస్యల పరిష్కారానికై సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలో ఎంఆర్సి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఎక్స్గ్రేషియా తదితర డిమాండ్లతో ప్లకార్డులతో రిలే నిరాహార దీక్ష చేశారు. వీరికి టిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు ఎండి గౌస్ మొయినుద్దీన్, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కోదాటి మధుసూదన్, తపస్ జిల్లా శాఖ అధ్యక్షుడు అధ్యక్షుడు ఇ రుగు శ్రీరామ్ లు దీక్షా శిబిరం వద్ద సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇటకాల రమేష్ కుమార్, మండల శాఖ అధ్యక్షుడు ఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు

## మల్లేష్ స్వామి-గాయత్రి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పటం పూజ, అభిషేకం,అన్నదాన కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన సింధు మొబైల్స్ ప్రొప్రైటర్ వద్దేగోని మల్లేష్ స్వామి-గాయత్రి దంపతుల నివాసంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పటం పూజ,అభిషేకం కార్యక్రమాలను గురుస్వాములు వెలుగు యాదయ్య,గోవర్ధనా చారి, సముద్రాల దైవాధీనం, పగిళ్ళ శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప ఆంజనేయ స్వాములకు మల్లేష్ స్వామి- గాయత్రి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రావుల నరసింహ గౌడ్ స్వామి,రావుల సైదులు గౌడ్(ఆర్.ఎస్)స్వామి,రావుల ఏడుకొండలు గౌడ్ స్వామి కీర్తనలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప, ఆంజనేయ స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మండల్ కొయ్యలగూడెం గ్రామంలో పర్వతాల లక్ష్మమ్మ కి మన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారముతో సిఎం రిలీఫ్ ఫండ్ కింద 30000/- రూపాయలు ఇవ్వడము జరిగింది. మరియు అల్మాసిపేట వెంకటయ్య కి ఎల్ఓసి 1,70,000/- రూపాయలు ఇవ్వడము జరిగింది.వడ్డేపల్లి వెంకటేశ్ కి ఎల్ ఓ సి 2,00,000/- రూపాయలు ఇవ్వడము జరిగింది. ఇట్టి కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ , మాజీ ఎంపిటిసి జెల్ల ఈశ్వరమ్మ కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ మండలం యూత్ ప్రధాన కార్యదర్శి ఏల మురళీ దేవాలయం అధ్యక్షులు కొలను మధు ఎర్రగుంట నరసింహ గుర్రం సత్తి రెడ్డి గడ్డం అశోక్ రాసాల నరసింహ ఊదరి నరసింహ తదితరుల పాల్గొన్నారు.



## హాలియాలోసమగ్ర శిక్ష కాంటాక్ట్ఉద్యోగుల నిరసనలు










ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:హాలియా డిసెంబర్:09

హాలియాలో ఎం ఆర్ సి ముందు సి అర్ పిస్,ఎం ఐ ఎస్,సి సి ఓ,కేజీబీవీ సి ఆర్ టి ఎస్ ఉన్నత పాఠశాలలలో పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు గా విధులు నిర్వహిస్తున్నటువంటి ఉద్యోగులు (ఎస్ ఎస్ ఉద్యోగులు) చేపట్టిన నిరాహార దీక్షలో, పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేస్తు, మీరు చేపట్టేటటువంటి మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో జరిగే ఏ కార్యక్రమానికైనా మా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం మీకు అండగా ఉండి, మీతో పాటు మీ ఉద్యమ పోరాటాలలో పాల్గొంటుందని టీఎస్ యుటిఎఫ్ అనుముల మండల ఉపాధ్యక్షులు చెన్ను వెంకట రెడ్డి, హామి ఇవ్వడం జరిగింది,మరియు అదే విధంగా కోశాధికారి ఇస్రం చంద్రయ్య , మరియు మద్దెల ప్రసాద్ , కూడా నిరాహార దీక్ష శిబిరంలో వారికి సంఘీభావం తెలియజేసినారు.

## తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:తెలంగాణ తల్లి విగ్రహం

తెలంగాణ ఖ్యాతికి,సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తూ ప్రతి ఇంట్లో ఆడబిడ్డలకు ప్రతీక గా నిలుస్తుందని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ఎండి.యూసుఫ్(తబ్బు)కొనియాడారు.తెలంగాణ ప్రజల అస్తిత్వం,ఆత్మగౌరవం,పోరాటం,సమైక రూపం,తల్లి ఆశీర్వాదం అన్ని కలగలిపిన నిండైన రూపమే తెలంగాణ తల్లి రూపమన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల పక్షాన కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎండి.యూసుఫ్(తబ్బు)తెలిపారు.



## ఎర్రగుంటపల్లిలో నిర్మించిన ఇళ్ల స్థలాలపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి

ప్రజా గొంతుక డిసెంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట మండల పరిధిలోని వినాయకపురం శివారు ఎర్రగుంటపల్లి గ్రామం లో ఆదివాసీలు,ఇతర పేదలు నిర్మించుకున్న ఇళ్ల స్థలాల గుడిసెలను ఫారెస్ట్ అధికారులు దుర్మార్గంగా పడగొట్టి సామాన్య ప్రజలు నివసించే హక్కుని కాలరాయడం సరికాదని.అలాగే ఫారెస్ట్ అధికారులు పేదలను బెదిరింపులకు గురిచేయడం సరికాదని,ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ నాయకులు రంగారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం నాడు ఎర్రగుంటపల్లి లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.గత ఇరవై ఆరు రోజుల నుండి ఆందోళన చేస్తున్న ఆదివాసీలు మరియు ఇతర పేదలు పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని,అలాగే ఫారెస్ట్ అధికారుల బెదిరింపులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్,నుపా భాస్కర్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు మండల నాయకులు కుంజా అర్జున్,గంగాల వెంకటేశు మరియు గంగాల భూలక్ష్మి తదితరులు పాల్గొని వారి మద్దతును తెలియజేశారు.



## ఘనంగా జన్మదిన వేడుకలు




ప్రజా గొంతుక ప్రతినిధి:- మక్తల్:-09-12-2024

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు మొత్తం కాంగ్రెస్ తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు నిండు నూరేళ్లు ఆయురా ఆరోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు సోనియా గాంధీ చలవతోనే డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటుపై తోలి ప్రకటన వెలువడింది అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు



## పద్మశాలి సంఘం ఎన్నికల ఓటర్ నమోదు చేయుట

పయనించే సూర్యుడు డిసెంబరు 9 డివిజన్ ప్రతినిధి సిరం దాసు
వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నలగొండ

రోజు జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియ లో భాగంగా గౌరవనీయులైన శ్రీ చిలివేరు కాశీనాథ్ గారిని కలిసి ఓటరు సమీకరణ పత్రం గురించి చర్చించడం జరిగింది వారికి సమీకరణ పత్రం ఇచ్చి కుటుంబ వివరాలు సేకరించడం జరిగింది తరువాత జరుగుతున్న పరిణామాల మీద సలహాలు సూచనలు మరియు వారి యొక్క ఆలోచనలు అనుభవాలు పంచుకోవడం జరిగింది.మీ యొక్క ఆలోచన విధానం చాలా బాగుందని అభినందించడం జరిగిందిపద్మశాలీలు అందరూ ఐకమత్యం తో కలిసి మెలిసి ఉండాలని కోరారు

## లక్కారం చెరువులోకి నీళ్లు వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలి



/ పాశం రఘుపతి మండల అధికార ప్రతినిది
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశానికి సభాధ్యక్షులుగా మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి అధ్యక్షత వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అందించడం జరిగింది. లక్కారం గ్రామంలో గతంలో రెండు మూడు పర్యాయాలు సర్పంచులుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచినారు. ఇప్పుడు అది మున్సిపల్ పరిధిలోకి రావడం జరిగింది. ఇక్కడ జరిగిన కార్యక్రమాలు అన్నీ కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడే అభివృద్ధి చేసుకున్న విషయం అదేవిధంగా లక్కారం కాలువ మల్కాపురం నుండి ఆ కాలువ ద్వారా చాలాసార్లు చెరువు నిండి అలుగేల్లి అందరి ప్రజలుకు ఆనందదాయకంగా ఉన్నటువంటి నీళ్ల సౌకర్యం మరి ఇప్పటివరకు కూడా ఎన్ని సంవత్సరాల నుంచి కూడా ఒక్కసారి కూడా లక్కారం చెరువులోకి కాల్వ రాకుండా మధ్య దళారీలు భూకబ్జాదారులు ఆపి నీళ్లు రాకుండా చేయటం జరిగింది. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి లక్కారం చెరువులోకి నీళ్లు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమం లో సుంకరి జంగయ్య గౌడ్ మున్సిపల్ అధ్యక్షులు .మరియు మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 9 / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

దళిత జర్నలిస్టుల ఫోరమ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ ఆదేశాల మేరకు దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టుల ఫోరమ్ 10 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కొత్తగూడెం ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా కేకులు కట్ చేసి అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న దళిత నాయకులను నాయకురాళ్లను పలువురిని దళిత జర్నలిస్టు పోరం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టు ఫోరం ద్వారా దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు గత పది సంవత్సరములుగా అలుపెరుగని పోరాటం చేస్తూ దళిత జర్నలిస్టులను చైతన్యం పరుస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దళితులు అంటేనే చులకనగా చేసే ఈ సమాజంలో దళిత జర్నలిస్టు సమస్యలను నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జాన్ సెక్రటరీ డేవిడ్ రాష్ట్రప్రభుత్వం దృష్టికి అనేక సమస్యలు తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ గారి 79వ జన్మదిన వేడుకలు

**గోపాల్ పేట:**




మండల కేంద్రంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారి 79వ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సోనియా గాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు, ఉమ్మడి గోపాల్ పేట్ మండల ఇంచార్జ్ సత్యశీల రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మాతృమూర్తి సోనియా గాంధీ డిసెంబర్ 9 అంటే సోనియా గాంధీ జన్మదిన వేడుక మాత్రమే కాదని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కెసిఆర్ కుటుంబం సోనియా గాంధీ కాళ్ళ మీద పడి మొక్కిన రోజని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి గురించి మాట్లాడుతున్నారని వజ్రాలు, వైడూర్యాలు, అలంకరానే తెలంగాణ తల్లిగా టిఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారన్నాని అలంకరణ కాదు ఆత్మ గౌరవం, వజ్రాలు వైడూర్యాలు కాదు తెలంగాణ గడ్డ అంటే పోరాటాల గడ్డ, ఉద్యమ గడ్డ, ఉద్యమ స్ఫూర్తితో నిండిన ఈ గడ్డను ఆ స్ఫూర్తితోనే ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ నాయకుల పరిపాలనలో ఏనాడు తెలంగాణ తల్లి గురించి మాట్లాడని పట్టించుకోని నాయకులు సోమవారం మాట్లాడుతున్నారని ఆనాడు సోనియా గాంధీ యావత్ తెలంగాణ ప్రజల బాగు కోసం ఉద్యోగ, ఉపాధి కోసం తెలంగాణ ఇస్తే కల్వకుంట్ల కుటుంబం మాత్రమే రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగాలు పొంది తెలంగాణ సంపదను దోచుకుని తెలంగాణ తల్లి విగ్రహానికి మాత్రమే వజ్రాలు వైడూర్యాలు అలంకరణ చేసి తెలంగాణ అంతా బంగారు తెలంగాణగా చేసినట్టుగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసారని అన్నారు.వారితో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులకు కొంకి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రో నేత సోనియా గాంధీ 4 దశాబ్దాల రాజకీయ ప్రస్థానం ప్రపంచానికి ఆదర్శం. అధికారం కోసం ఆమె రాజకీయాల్లోకి రాలేదు.రాజకీయ కుటుంబంలో ఉన్న ఒక సాధారణ గృహిణి గానే పరిమితమైన ఆమెను విషాదకరమైన పరిస్థితులు రాజకీయాల్లోకి నడిపించాయి. వార్డు మెంబర్ పదవిని త్యాగం చేయడానికి కూడా సిద్ధపడని నేటి రోజుల్లో మూడుసార్లు ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసి కర్మయోగిలా రెండు విడతలలో మొత్తం 22 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఆమె సేవ ల అందించారు. 2004 ఎన్నికల సందర్భంగా 'కాంగ్రెస్ కి హాత్.. గరీబోంకి సాత్'( కాంగ్రెస్ హస్తం-పేదల నేస్తం) అనే నినాదం ఇచ్చి దేశ ప్రజల మనస్సులను చూరగోనడమే కాకుండా 2004లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం చేపడానికి ఆమె ఎంతో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్ పేట్ మండలలా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శీల రెడ్డి,టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగశేశి యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఎండి బాలపీరు,మాజీ వైసీపీ చంద్రశేఖర్,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య,మండల ఉపధ్యక్షులు సుధాకర్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేతేపల్లి వెంకటయ్య,ఖాలిక్,బ్యాదరీ శాంతయ్య, శివాలు, కర్రోల్ల శ్రీరాములు, యాదగిరి, కవెల రాములు, సామేలు, బైండ్ల భాస్కర్ ,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-09-12-2024

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలంలోని ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకున్నారు వడ్వాట్ మాజీ సర్పంచ్ జి.రవీందర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల తల రాత, 60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినం. అని అన్నాడు రాష్ట్రమిచ్చిన సోనియమ్మ జన్మదినం సందర్భంగా టపాసులు పేల్చి,కేక్ కట్ చేసి, స్వీట్లు పంపించడం జరిగింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా, రాజకీయంగా ఇంకొక ప్రాంతంలో మనుగడ ప్రశ్నర్ధకమైన, ఆలోచించలేదు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను, 60 యేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మన తెలంగాణ ప్రదాయిని సోనియా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్ . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ వడ్వాట్ మాజీ సర్పంచ్ జి రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏజెన్సీ ప్రాంత భూములను అటవి శాఖకి కేటహించటాన్ని నిలుపుదల చేయాలి

కుంరం భీం యువజన సంఘం అధ్యక్షులు పెంద్రం హన్మంత్ ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం కాసిపేట మండలంలోని




ఏజెన్సీ ప్రాంతమైన రొట్టపెల్లి గ్రామపంచాయతీ పరిధి లోని భూములను, గుట్ట బోరులను ఎలాంటి అనుమతులు లేకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, అటవీ శాఖకు ఇచ్చేవిదంగా చేస్తున్న చర్యలను వెంటనే ఆపివేయలని కుంరం భీం యువజన సంఘం నాయకులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసినట్టు మీడియాతో తెలిపారు.ఖనిజ శాఖ, మరియు రెవెన్యూశాఖ, వారు గట్రపెల్లి ప్రాంతంలోని అటవీ శాఖకు చెందిన భూమిని తీసుకొని కంపెనీకి ఎలాంటి సంబంధం లేని ప్రాంతమైన రోట్టపేల్లి లోని రెవెన్యూ, గుట్టబోరు భూములను, దొంగ చాటున ఏజెన్సీ ప్రాంత హక్కులు పీసా చట్టం 1/70 ఉల్లంఘించి గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా ఎలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రాంత భూములను అటవీ శాఖకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని అన్నారు.అటవీ శాఖకు ఈ భూములు ఇచ్చినట్లైతే ఈ ప్రాంత ప్రజలకు, ఆవులకు, మేకలకు అనేక రకాలైన ఇబ్బందులు ఎదురౌతాయన్నారు. అంతే కాకుండా గ్రామ పంచాయితీకి రాబోయే రోజుల్లో ఆదాయం కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు.కావున కంపెనీ గూర్చి ఆలోసించకుండా గిరిజన ప్రజల గురించి ఆలోసించి, ఏజెన్సీ ప్రాంత హక్కులను కాపాడుతూ, ఎలాంటి అనుమతులు జారిచేయకుండా ఈ ప్రాంత భూములను అటవీ శాఖకు ఇవ్వకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజవాణిలో కోరినట్లు కుంరం భీం యువజన సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంరం భీం యువజన సంఘం అధ్యక్షుడు పెంద్రం హన్మంత్,ఉపాధ్యక్షులు, కోవ వినోద్,టేకం శ్రీనివాస్, కోశాధికారి ఆత్రం నాగరాజు, నాయకులు చిక్రం రామ్ దాస్, కుర్సింగ జలపతి, టేకం ఎర్రయ్య,చిక్రం లక్ష్మణ్,ఆడ జంగు,పెంద్రం మారుతి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్ల ప్రజల ఆశలకుప్రాణం పోసి పోసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ డిసెంబర్ 09, జవహర్ నగర్ ప్రతినిధి.



మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సోనియాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్ గొడుగు వేణు, లావణ్య సతీష్, కృష్ణా గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, శ్రీనివాస్, రాజు యాదవ్ , భాస్కర్, సాయి కృష్ణ, మహిళా నాయకురాలు సునీత , అనంతలక్ష్మి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయికల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డి.ఎస్.పి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్




జగిత్యాల డి.ఎస్.పి. రఘు చందర్ సోమవారం రోజు రాయికల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డుల తనికి చేసి రికార్డుల నిర్వహణ, నేరాల నమోదు మరియు సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకుని, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి,రాయికల్ ఎస్సై సుదీర్ రావు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఆశా వర్కర్ల ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించాలి

అక్రమ అరెస్టులతో కార్మిక ఉద్యమాలను అపాలేరు
ప్రజా గొంతుక డిసెంబర్ 9 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలం లో అక్రమ అరెస్టులతో కార్మిక ఉద్యమాలను ఆపలేరని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలపై చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా ఆశా వర్కర్లను సోమవారం ములకలపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.అక్రమ అరెస్టులతో కార్మిక ఉద్యమాలను అణిచి వేయాలని చూస్తే ప్రజలు ప్రభుత్వనికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.అరెస్ట్ అయిన ఆశ కార్యకర్తలను బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి,నాగలక్ష్మి,మాణిక్యమ్మ,పద్మ,శైలేజ,సూజత,మీనా కుమారి,మేరీ,తదితరులు పాల్గొన్నారు.

# ఏదుళ్ళగూడెం. స్టేజి వద్ద వ్యక్తి మృతి.

వలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామ సమీపంలో అనుమానాస్పద స్థితిలో డ్రైవర్ మృతి చెందినట్లు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు. పోలీసులు. తెలిపిన వివరాలు ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మాదారం గ్రామానికి చెందిన సందెల శివ ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఆదివారం వేములకొండకు ఆటో కిరాయి ఉందని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. సోమవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఏదుల్లగూడెం స్టేజి వద్ద మరణించాడని తెలియడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో . మృతుడి భార్య సందెల శారద ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.



# సోనియా గాంధీ జన్మదిన వేడుకల లో మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ అన్నప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ దంపతులు గ్రామంలోని అయ్యప్ప స్వాములకు సోనీయా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీరుద్రరామేశ్వర దేవస్థానములో అయ్యప్ప స్వాములు అన్నప్రసాదా కార్యక్రమం అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది అనంతరం సద్దాంహుస్సేన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగుతూ ఉండాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది అని తెలిపారు%ో.

# ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం..

సిపిఎం ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మక పాత్రను పోషిస్తామని సిపిఎం పార్టీ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంఇచ్చిన హామీలన్నీహామీలు అమలు చేయాలి.రెండు లక్షల రుణమాఫీ అర్హులందరికీపూర్తిగాచేయాలి.ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ అందించాలి. మహిళలకు 2500 రూపాయలు వెంటనే అమలు పరచాలి మధిర మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ ని వెంటనే ఏర్పాటు చేయాలి,ఎండపల్లి గుట్ట నుండి అక్రమంగా చేస్తున్న మట్టి తవ్వకాలను నిలిపివేయాలి.వంద పడకల ఆసుపత్రిని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తేవాలి.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై త్వరితగతిన చర్యలు చేపట్టాలి.మధిర బోనకల్ మండల కేంద్రాలలో రైల్వే అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టాలి.నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి సారించాలిలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అందరికీ అమలుపరచలేదని వాటిని వెంటనే అమలు పరచాలని.రైతు రుణమాఫీ పై రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామనితెలిపారు.ప్రజా సమస్యలపై పోరాటాలకు గత ప్రజా ప్రతినిధులు నాయకుల స్ఫూర్తితో వామపక్ష ఉద్యమ పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు.విలేకరుల సమావేశంలోజిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, దొండపాడు నాగేశ్వరావు, పట్టణ మండల కార్యదర్శి పడకంటే మురళి, మంద సైదులు, టౌన్ కమిటీ సభ్యులు పాపినేని రామనర్సయ్య పల్లి కంటి విల్సన్ నాయకులు తేలపోలు రాధాకృష్ణ, మండవ ఫణీంద్ర కుమారి,పెట్టి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసింది

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు బి ఎస్ పి మధిర నియోజకవర్గం అధ్యక్షులు గంధం వంశీ ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య ముగ్గురు కలిసి రాష్ట్ర ప్రభుత్వం అధికారం రాకముందు కొన్ని హామీలు ఇచ్చి అధికారం వచ్చాక హామీలను నెరవేర్చలేక పోయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం

57 సంవత్సరాలు వారికి పింఛను ఇస్తామని చెప్పి ఇంతవరకు కొత్త పెన్షన్ లేవు

2) గత ప్రభుత్వం దళిత బంధువు అని చెప్పి పది లక్షల రూపాయలు ఇస్తే మేము అధికారంలోకి వస్తే అంబేద్కర్ అభయహస్తం 12 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు అవి ఎంతవరకు నెరవేర్చలేదు

3) అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తామని ఇంతవరకు అవి లేనే లేవు

4) నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు అవి లేవు

5) డిగ్రీ చదువుతున్న మహిళలకు స్కూటీ ఇస్తామన్నారు అవి లేదు

6) గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి లక్ష 116 రూపాయలు ఇస్తుంటే మేము అధికారంలోకి వస్తే తులం బంగారం అని చెప్పారు అవి ఎక్కడ

7) 18 సంవత్సరాల పైబడిన మహిళలందరికీ 2500 రూపాయలు ఇస్తామని చెప్పి అవి ఎక్కడ ఇలా చెప్పుకుంటూ పోతే పేద ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాక నాకు ఎవరో తెలియదు అన్నట్టుగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లోని బడుగు బలహీన ప్రజల గురించి అసెంబ్లీలో చర్చ పెట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షుడు ఇరుగుజానేసు బి ఎస్ పి మధుర నియోజకవర్గ అధ్యక్షులు గంధం వంశీ ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

# వీల్ చైర్ క్రికెట్ లో ప్రతిభ చాటిన సంధిగారి నరేష్

పదిహేను సంవత్సరాల వయస్సులో ప్రమాదవశాత్తు వెన్నుముక్క ప్రమాదం

ప్రజాగొంతుక,చౌడాపూర్:






కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహ పురుషులవుతారు అన్న సినీ గేయాన్ని పోలిన విధంగా మరియు మనిషి తలుచుకుంటే ఎంతటి అసాధ్యమైనా సుసాధ్యం చేయగల శక్తి ఉంటుందని, లక్ష్యాన్ని సాధించడంలో అంగవైకల్యం అడ్డురాదని వాస్తవ రూపంలో నిరూపించాడు.చౌడాపూర్ మండలం మరికల్ గ్రామానికి చెందిన సంధిగారి నరేష్ పదిహేను సంవత్సరాల వయస్సులో ప్రమాదవశాత్తు ఆటో ప్రమాదం లో వెన్నుముక్క విరిగి మంచానికే పరిమితం అయ్యాడు. చిన్నతనంలోనే మంచానికి పరిమితమై ఇక జీవితంలో పైకి ఎదగడం అసాధ్యం అనుకున్న తరుణంలో కొన్ని సంవత్సరాలకు మెల్లగా కోలుకొని వీల్ చైర్ సహాయంతో జీవితాన్ని కొనసాగిస్తూ సమాజంలో అడుగిడి వీల్ చైర్ క్రికెట్లో ప్రావీణ్యాన్ని పొందారు.వీల్ చైర్ క్రికెట్లో ప్రావీణ్యాన్ని పొందడంతో పాటు ఆటలో అత్యుత్తమంగా రాణిస్తూ తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ దేశ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది.డిసెంబర్ 4 నుండి 6వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లో జరిగిన ఉమాంగ్ గౌరవదీప్ నేషనల్ వీల్ చైర్ క్రికెట్ టోర్నమెంట్లో ఆయా రాష్ట్రాల మధ్య జరిగిన క్రికెట్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించిన సంధి గారి నరేష్ రాష్ట్రానికి ప్రథమ స్థానం బహుమతి సాధించడంలో కీలక భూమిక పోషించారు.ఓపెనింగ్ బౌలర్గా రాణించి తెలంగాణ విజయంలో కీలక పాత్రధారిగా మారాడు.ఎలాంటి పరిస్థితుల్లోనూ కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు అందుకు అంగవైకల్యం లాంటిది కూడా అడ్డు కాబోదని సంది గారి నరేష్ నిరూపించాడు.టిడిఎస్ఎస్ మరియు ఎన్ డి డబ్ల్యూ సభ్యులు సంధిగారి నరేష్ అట ప్రదర్శన పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆశా వర్కర్ల అరెస్ట్ అప్రజాస్వామికం

ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఆశ వర్కర్ల ను ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ అప్రజాస్వామికమమని ఆశ వర్కర్ ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు వేతనాలు 18000/- వేల కు పెంచాలని శాంత యుతంగా హైదరాబాద్ కోఠి మెడికల్ డైరెక్టట్ ముందు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆశాల పై మహిళలు అని చూడ కుండా మగ పోలీసులు చీరలు లాగుతూ ఆశాలపై చేతులు వేస్తూ బిఆర్ టి యు రాష్ట్ర నాయకులతో పాటు ఆశాలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టో లో 18000/- వేల వేతనం ఇస్తామని చెప్పారని, ఇచ్చిన హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ తో అసెంబ్లీ సమావేశంలో నిర్ణయం చేయాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వం ఆశాల వెడల కఠినంగా వ్యవహారించడం హెయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా అన్నీ రంగాల కార్మికులు అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, ఏఎన్ఎం లు ఫిల్డ్ అసిస్టెంట్స్, మధ్యాహన్న భోజన కార్మికులు అన్ని రంగాల కార్మికులు వెయ్యి కండ్ల తో వెదురు చూస్తున్నారని, పని భారం పెరిగింది వేతనం గొర్రె తోక బెత్తేడే అనే చందగా ఉందని కార్మికులు అనుకుంటున్నారని అన్నారు. తక్షణమే వేతనాలు పెంచి సమస్యలు పరిష్కారం చేయాలనీ లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు

# అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 9/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 9 సోమవారం కొత్తగూడెం ఏరియాలోని అధికారులు మరియు యూనియన్ ప్రతినిధులతో మల్టీ డిపార్ట్మెంట్ టీం నిర్వహణ మరియు దాని యొక్క ఆవశ్యకతను తెలియజేసే సమీక్ష సమావేశం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం ఎం. షాలేం రాజు హాజరుకాడమైనది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం గారి ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ తేదీ.10.12.2024 నుండి 14.12.2024 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని ఉపరితల గనులు మరియు అండర్ గ్రౌండ్స్ డిపార్ట్మెంట్లలో ఈ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేయడం జరిగింది.ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచడంలో మరియు సంస్థను ముందుకు తీసుకుపోవడంలో వారి బాధ్యత ఎంతుందో తెలుసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ గారు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్.ఓ.టు జిఎం జి.వి. కోటిరెడ్డి ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజెంట్ బి రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. రమేష్, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులుమధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర టౌన్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు కాంగ్రెస్ పార్టీ మండల మధిర మండల అధ్యక్షులు సురంశెట్టి కిషోర్ మధిర పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో, ఇక్కడ ప్రజలతో సోనియాగాంధీది విడదీయలేని అనుబంధం అన్నారు. 60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, మన దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. అంతేగాక నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. ఇక సోనియాగాంధీ జన్మదినము తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలోమధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తుమటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు నిడమానూరి వంశీ కృష్ణ బొమ్మ కంటి హరిబాబు మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు కోరంపల్లి చంటి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ వెంకట రమణా నాయక్ సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీను మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఫయాజ్ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర తలుపుల వెంకటేశ్వర్లు కోట నాగరాజు బండారి నరసింహారావు మోదుగబాబు మైలవరపు చక్రి కోటా డేవిడ్ రామారావు యూత్ కాంగ్రెస్ నాయకులు పోచెపల్లి సురేష్ సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తేపరపు సంగయ్య, సూర్యదేవర కోటేశ్వరరావు సంపసాల రామకృష్ణ, ఆవుల శీను జాకీర్ హుస్సేన్ కర్నాటి శీను గౌసిద్దీన్ ఎండి రహీం మొండెం వెంకన్న గొల్లమండల శీను గుండా వీరారెడ్డి బహటం శ్రీనివాసరాజు మైలవరపు లక్ష్మి, మొదలగువారి పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
మంగళవారం10 డిసెంబర్ 2024

# మండల అదనపు విద్యాధికారికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఇటీవల సూర్యాపేట మండల అదనపు విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టిన శేష గాని శ్రీనివాస్ గౌడ్ ను కవి గాయకుడు, భవిష్య విద్యాసంస్థల ఎకానమిక్ డీన్ కొంపెల్లి దశరథ సోమవారం ఆయన కార్యాలయం మర్యాదపూర్వకంగా కలిసి బోకే శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులలో వెలుగులు నింపి ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలవడమే కాకుండా ప్రధానోపాధ్యాయుడిగా, గొప్ప పరిపాలన దక్షకుడు గా పదవికి వన్నె తెచ్చి నేడు మండల అదనపు విద్యాధికారి గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమన్నారు. తన తండ్రి, తాత శేష గాని లింగయ్య సైతం ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అదనపు విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై అభిమానంతో హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా వచ్చి సన్మానించినందులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోబుల్ హైస్కూల్ కరస్పాండెంట్, భవిష్య విద్యాసంస్థల జిల్లా బాధ్యులు నామాల గురుమూర్తి, తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మ) పట్టణ అధ్యక్షులు శేష గాని నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# సోనియా గాంధీ గారి జన్మదినం పురస్కరించుకొని.. అంగన్వాడి చిన్నారులకు కుర్చీల .. పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ: మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో.. పరిగి శ్యాసనసభ్యులు.. గౌ. డాక్టర్. టీ రామ్మోహన్ రెడ్డి. జన్మదినం.. పురస్కరించుకొని.. నవంబర్ 28 తేది రోజున గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రములో.. విద్యార్థులకు.. పండ్ల పంపిణీ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ నాయకుల తో కలిసివేళ్ళగా.. అంగన్వాడి టీచర్ల అభ్యర్థన మేరకు మోత్కూరు గ్రామంలోని (అంగన్వాడి కేంద్రాల్లో ) చిన్నారి బాలబాలికలకు కూర్చోవడానికి కుర్చీలు కావాలని అడిగిన వేను వెంటనే స్పందించి రెండు అంగన్వాడీ కేంద్రాలకు సరిపడా కుర్చీలు ఏర్పాటు చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ..శ్రీ చెన్ రెడ్డి మురళీధర్ రెడ్డి. హామీ ఇచ్చినారు.. తదు అనుగుణంగా.. ఈ రోజు.. డిసెంబర్ 9 వ తేది. తెలంగాణ రాష్ట్ర ప్రదాత .. గౌ శ్రీమతి సోనియా గాంధి. జన్మదినాన్ని పురస్కరించుకొని.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి విజయ కుమార్ రెడ్డి.. మరియు మండల , గ్రామ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో..గౌ మురళీధ రెడ్డి. అంగన్వాడి కేంద్రాలలో .. కుర్చీల పంపిణీ చేయడం జరిగింది.

# ప్రజా పాలన విజయోత్సవాల లో పబ్లిక్ టాయిలెట్స్ నీ శుభ్రపరిచిన ఆటో డ్రైవర్స్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల







ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు సోమవారం రోజున ఆటో యూనియన్ సంఘం లోని 50 మంది సభ్యులు టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.కోరుట్ల పట్టణంలోని ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, ఆటో యూనియన్ సంఘ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మికుంట లో అక్రమ నిర్మాణానికి నోటీసులు జారీ.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న లోకిని ఇంటికి మున్సిపల్ అధికారులు ఈ నెల 7న నోటీసులు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని గత నెల 26న చేసిన ఫిర్యాదు మేరకు స్పందించిన మున్సిపల్ అధికారులు సదరు ఇంటి నిర్మాణదారుడు 0.60 మీటర్లు అన్యాక్రాంతానికి పాల్పడుతూ మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో 7 రోజుల లోపల దానికి సంబంధించినటువంటి వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల పట్టణంలో వరుసగా అక్రమ కట్టడాలపై మున్సిపల్ సిబ్బంది కఠినంగా వ్యవహరిస్తుండడంతో.. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మా ణాలు చేపడుతున్న వారి వెన్నులో వణుకు పుడుతుంది.దుర్గకాలనీలో అక్రమ నిర్మాణంపై వచ్చిన కలకోటి శ్రీనివాస్,దాసరి పోషయ్య,పోలు సంపత్,రావుల సదానందం,కోటేష్ ,అరుకాల రవీందర్,బొజ్జ శరత్ కుమార్,కళకోటి కపిల్ ,పంచగిరి తిరుపతి,కామిషెట్టి శ్రీకాంత్.విలసాగర్,సమ్మయ్య .శెనిగరపు రాకేశ్ .ఆకుల ప్రభాకర్ .గడ్డి మల్లయ్య,ఆరుకాల కుమారస్వామి సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైతం నోటీ సులు జారీ చేయడమే కాకుండా ఇప్పుడు నోటీసులు జారీ చేయడంతో అక్రమ కట్టడం నిర్మాణాలపై ఫిర్యాదులు రావడమే ఆలస్యం తక్షణమే స్పందిస్తున్న మున్సిపల్ అధికారుల తీరు పట్ల హర్షం వ్యక్తమౌతుంది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలు చేపట్టే అక్రమ నిర్మాణదారుల లోపల కొంత మార్పు వస్తుందని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు.



OFFICE OF THE JAMMIKUNTA MUNICIPALITY

Lr.No.G1/MCJ/W07/2024 Dt.: 05-12-2024

SHOW CAUSE NOTICE

(U/s 178(2),(B), 180 (I) & ... Telangana Municipalities Act, 2019)

Sub:-Jammikunta Municipality –Town Planning Section – Deviation to Sanctioned plan made by Lokini Tirupathi, s/o Sammaiah ,in Sy.No.718/c, situated at durga colony,Jammikunta Municipal limits – Removal of Deviation to the permission by encroaching the road affected potion on south side up to 0.60m and the set back deviations – Regarding.

Ref: 1.This Office building permit order No.361503/JAMM/0009/2024, dated 30.01.2024, accorded in favour of Lokini Tirupathi S/o sammaiah.
2. Objection of Sri Dasari pochalu and others, dated 25.11.2024.

* * * * *

With reference to the subject cited, it is brought to the notice of the undersigned, during the rounds of inspection, it is observed that vide reference 1st cited, Lokini Tirupathi has obtained permission for construction of G+1 Residential Building, in Sy.No.718/c, situated at Durga colony, Jammikunta Municipal limits, but constructing the building in deviation to the sanction plan by encroaching the road affected potion on Westside up to 0.60m and violated the set back rules.

The details of Deviation to sanction plan of as follows:
1.Encroached road affected portion on south side road up to 0.60m.
2.Rear set back as per sanctioned plan is 1.00m but as on ground 0.00m
3.Side1 set back as per sanctioned plan is 1.00m as on ground 0.00m
4.Side2 set back as per sanctioned plan is 1.00m as on ground 0.00m

Therefore, I hereby call upon to show cause why your structure which was constructing in deviation to the permission by encroaching the road affected potion on West up to 0.60m and above mentioned set back deviations should not be removed within (7) days from the date of receipt of this notice, failing which the road affected portion and set back deviation portion will be removed by the District Task Force duly following the rules in force.

Commissioner
Jammikunta Municipality
Commissioner
Municipal Council, Jammikunta
Dist Karimnagar

To
Lokini Tirupathi,
S/o sammaih,
SY.NO. 718,
Durga colony, Jammikunta.

# గుర్రంపోడులో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



తెలంగాణ రాష్ట్ర ప్రదాయని ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు గుర్రంపోడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి స్వీట్లు పంచారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటుసోనియా గాంధీచొరవతో సాధ్యమైందన్నారుఆమె జన్మదినం ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిగాలి రవికుమార్,పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సయ్యద్ మియా, బొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాజీ ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ అధ్యక్షులు కమతం జగదీశ్వర్ రెడ్డి, ,తెనాలి కొండలు, కొండమీది వెంకన్న ,తెనాలి శీను, సీత గవంతు, ఎల్లేష్, చిరంజీవితదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చేతులమీదుగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కి మెమోరండంలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ:డిసెంబర్:09



తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గడిల శ్రీకాంత్ మరియు ప్రధాన కార్యదర్శి ఊసిరెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కబడి అసోసియేషన్ స్పోర్ట్స్ కోడ్ అనుసంధానంగా పనిచేస్తున్నటువంటి నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెంకట్రాం , మరియు కార్యవర్గ సభ్యులు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరెండమ్ లు ఇవ్వడం జరిగింది విషయం గత 40 సంవత్సరాలుగా కబడ్డీ అసోసియేషన్ నడుపుతున్నటువంటి సభ్యులను సుప్రీంకోర్టు ఏ కె ఎఫ్ ఐ స్పోర్ట్స్ కోర్టు ప్రకారం టూ టైమ్స్ కంటే ఎక్కువ రోజులు అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా కొనసాగడానికి వీలు లేదు అని సుప్రీం కోర్ట్ ధర్మసనం తీర్పు ఇవ్వడం జరిగింది కావున ఇప్పటినుంచి గవర్నమెంట్ నిర్వహిస్తున్నటువంటి ఎలాంటి స్పోర్ట్స్ ఈవెంట్స్ కబడ్డీ సంబంధించిన సబ్ జూనియర్ జూనియర్ సీనియర్స్ కబడ్డీ క్రీడలను నిర్వహించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరడమైనది ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తలారి యాదన్న , జాతీయ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ ,బాలు ,వెలుగు శంకర్ లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొని మెమోరండం సమర్పించడం జరిగింది సమర్పించడం జరిగింది ఇట్టి విషయాన్ని డి ఎస్ డి ఓ కుంభం నర్సిరెడ్డికి కూడా మెమోరండం ఇవ్వడం జరిగింది

# 6 అబద్ధాలు 66 మోసాల కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకంగా జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న






ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్: డిసెంబర్:09

హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో 7-12-2024 రోజున జరిగిన 6 అబద్ధాలు 66 మోసాలు కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకంగా జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంకల దీపక్ రెడ్డి , జూబ్లీహిల్స్ నియోజకవర్గం టీం ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు పట్టణం ప్రజా ప్రతినిధుల బి ఆర్ ఎస్ శ్రేణులు

ప్రజా గొంతుక పెబ్బేరు





పెబ్బేరు పట్టణ మరియు పెబ్బేరు మండల ప్రజా ప్రతినిధులకు, బి ఆర్ ఎస్ శ్రేణులందరికీ నమస్కారం. తెలంగాణ రాష్ట్ర సాధనకు కేంద్రం తెలంగాణ రాష్ట్రం ఇస్తామని ప్రకటించిన, రోజు డిసెంబర్ 9,ఈరోజు ఉదయం9:30 నిమిషాలకు సుభాష్ చౌరస్తా లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి,పాలాభిషేకం కార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ కో ఆప్షన్సభ్యులు మార్కెట్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు,డైరెక్టర్ సింగల్ విండ చైర్మన్లు, వైస్ చైర్మన్ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,

# స్నేహితుడి కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 09



హనుమకొండ జిల్లాశాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన బుట్టి లసవమ్మ అనారోగ్యంతో మృతిచెందగా లచ్చమ్మ కుమారుడు చంద్రమౌళితో పదవ తరగతి (1996-97) చదువుకున్న చిన్ననాటి మిత్రులు సోమవారం రోజు మిత్రుని ఇంటికి వెళ్లి మిత్రుని తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి క్వింటల్ బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్ ,కిరణ్ ,బిక్షపతి, శ్రీనివాస్, పి. శ్రీనివాస్, చెక్క ప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత పర్వం- బూత్ కమిటీల ఎన్నికల పండుగ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల పట్టణ కేంద్రంలో మునుగోడు నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు మరియు సంస్థాగత ఎన్నికల అధికారులతో కలిపి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలోని 307 పోలింగ్ బూతులలో బూత్ కమిటీల ఎన్నిక నిర్వహించాలని, బిజెపి కార్యకర్తలు క్రమశిక్షణ కలవారని, ఉత్సాహవంతులను, యువకులను బూత్ కమిటీ అధ్యక్షులుగా నియమించాలని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి జెండా ఎగురుతుందని, తెలంగాణ ప్రజలు రేవంత్ ప్రభుత్వం పై అసంతృప్తిగా ఉన్నారని,6 అబద్ధాలు 66 మోసాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా సంస్థగత ఎన్నికల అధికారి కట్ట సుధాకర్ రెడ్డి, నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జక్కలి రాజు,జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, దర్శనం వేణు, బొడిగె అశోక్, కోమటి వీరేశం, పిట్టల శ్రీనివాస్, సోమ నరసింహ, బచ్చనబోయిన దేవేందర్ , కైరం కొండ అశోక్ , కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, పెంబర్ల జానయ్య, పందుల సత్యం, ముదిగొండ ఆంజనేయులు, దాచేపల్లి నరసింహ గుప్తా, పి రాజేందర్ నాయక్, రావుల ఎల్లప్ప, బిక్షపతి, పబ్బు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక డిసెంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల అంజి కేకు కత్తిరించి సోనియా గాంధీ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ. అరవై సంవత్సరాల నుండి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు. సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా ప్రారంభించిన ఉచిత మహిళా బస్సు ప్రయాణం నేటితో విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకుందని అన్నారు. ప్రజా విజయోత్సవంలో భాగంగా వారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సామాజిక తెలంగాణకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ట అసెంబ్లీలో చేయడం శుభ పరిణామం అన్నారు. అదేవిధంగా సంవత్సర కాలంలో రాష్ట్రం అన్ని రకాల రంగాలలో మార్పు వచ్చిందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ట్రైలర్ విజయవంతం అయిందన్నారు. సన్న వడ్ల కు అయిదు వందల రూపాయలు బోనస్ తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పది సంవత్సరాల లో రాని కొలువులు పది నెలలు ఇచ్చి చూపించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. చదువుకునే యువకుల్లో పోటీ తత్వం పెరిగిందని,సర్కారు కొలువుల కోసం పోటీ తత్వం పెరిగిందని అన్నారు,రైతు రుణమాఫీ లో తెలంగాణ రాష్ట్రం దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. సంవత్సర కాలంలో గత ప్రభుత్వం చేసిన అప్పులకు సుమారు అరవై వేల కోట్ల రూపాయలు వడ్డీలు చెల్లించిన సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎక్కడ రాజీ పడలేదన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో పరిగెట్టనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఎమ్మెల్యేజారే ఆదినారాయణ నాయకత్వంలో నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి పెద్ద పేట వేస్తున్నామన్నారు. ఉచిత విద్యాసంక్షేమ హాస్టల్ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేసే విధంగా పనిచేస్తున్నాయన్నారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతంగంపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధ చర్యలు నిలుపుదల చేయాలి.

యం. గిరి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత...ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం రాతపూర్వకంగా కనీస మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని ఉద్యమాలు ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసినదే ఇచ్చిన హామీ కూడా అమలు చేయకుండా బిజెపి ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరిస్తుందితడిసిన ధాన్యాన్ని కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలనిఖమ్మం జిల్లాలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని వెంటనే రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బోనకల్ మండలంలో విచ్చలవిడివి నడుస్తున్న బెల్టు షాపులను నియంత్రించాలని ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు మద్యం అమ్ముతూ దోపిడీ కి పాల్పడుతున్న సిండికేట్ ముఠాను కట్టడి చేయాలని కోరుతున్నాం జూన్ 2 శ్రీ లక్ష్మీ వైన్స్ 87 నెంబర్ షాపు వద్ద జరిగిన ఘర్షన లో చనిపోయిన ఉయ్యాల నాగేంద్రబాబు ఎస్టీ ఎరుకల కులానికి చెందిన వ్యక్తి,హత్య విషయంపై త్వరలోనే కుటుంబ సభ్యులు పార్టీ తరపున కూడా ఎస్సీ ఎస్టీ కమిషన్ కలిసి బినామీ కాంట్రాక్టర్లు, మద్యం దుకాణ యజమాని పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏ ఐ కె ఎమ్ ఎస్ మండల నాయకులు వెంకటేశ్వర్లు గోవిందరావు పి వై ఎల్ నాయకులు ఉపేందర్ పాల్గొన్నారు.

# ఎండపల్లి గుట్టలో మట్టిదందా...

అభివృద్ధి ముసుగులో తరలిపోతున్న మట్టి చోద్యం చూస్తున్న అధికారులు.
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్






అధికారం అండతో అభివృద్ధి ముసుగులో యదేచ్చగా ఆక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎండపల్లి గుట్ట నుంచి ఆక్రమంగా మట్టి తకలిపోతున్నా పట్టించుకొనేనాథుడే కరువయ్యారు. మధిరతోపాటు ఆంధ్రా ప్రాంతంలోని చుట్టుపక్కల పలు మండలాలకు ఈమట్టిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా మట్టిని టిప్పర్లతో బయటకు పంపించేస్తున్నారు. మధిర మండలం ఎండపల్లి గుట్ట వద్దనుంచినేషనల్ హైవే రహదారికి మట్టిని తోలుకొనే%శీ%దుకు అనుమతులు తీసుకున్నారు. అలాగే మధిరప్రాంతంలో పలు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో బాగంగా రోడ్ల నిర్మాణానికి ఇక్కడి నుంచిమట్టిని తరలిస్తున్నారు. అయితే ఇంతవరకుబాగానే ఉన్నా. అభివృద్ధి ముసుగులోనే మరికొంత మట్టి ఇక్కడి నుంచి టిప్పర్ల ద్వారా భారీగా బయటకు వెళ్తుంది. పైకి చూడటానికి ఈగుట్ట నుంచి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగారోడ్ల నిర్మాణానికి మట్టితోలుతున్నట్లు కన్పిస్తున్నప్పటికీ రెండో కోణంలో ఆక్రమార్కులు ఇదేఅదునుగా మరికొన్ని చోట్లకు మట్టిని తరలి స్తూ. సొమ్ము చేసుకుంటున్నారు. అధికార పార్టీకిచెందిన ఇద్దరు వ్యక్తులు మట్టిని తరలించిసొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎండపల్లి గుట్ట ప్రాంతం ఆంధ్రా-తెలంగాణరాష్ట్రాల సరిహద్దులో ఉంటుంది. ఇక్కడి నుంచిరెండు కిలోమీటర్ల దూరంలోనే ఆంధ్రా ప్రాంతగ్రామాలున్నాయి. ఈ మట్టిని ఆంధ్రాలోని పలుప్రాంతాలకు తరలించి అక్కడ అమ్ముతున్నారు. అలాగే మధిర పట్టణంలో కూడా విక్రయిస్తున్నారు. టిప్పుకు రూ. 8వేల చొప్పున మట్టిని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలువినిపిస్తున్నాయి. స్థానిక రైతులు కొంతమందిఅదేమిటని ప్రశ్నిస్తే రోడ్ల నిర్మాణాలకు మట్టినితరలిస్తున్నామని సమాధానమిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండపల్లిగుట్ట ఉత్తరభాగం వైపు భారీ ఎత్తున గతంలోఎన్నడూలేనివిధంగా మట్టి తవ్వకాలు జరిగాయి. ఎండపల్లి గుట్టలో మట్టి తవ్వకాలు చేస్తున్న ఎక్స్వేటర్ దృశ్యంహద్దులు దాటి తవ్వకాలుచేపడుతున్నారు. ఎండపల్లి గుట్టలో హద్దులుదాటి ఇతరప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్నారు. సామాన్యుడు ట్రక్కు మట్టిని సొంతింటీ అవసరాలకు తోలుకుంటే నానా ఇబ్బందులు పెట్టే అధికారులు కనీసం మట్టి తవ్వకాలపై సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో పెద్దఎత్తున ఆక్రమంగా మట్టి తరలివెళ్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లోనైతే పెద్ద సంఖ్యలో టిప్పర్లలో చెందిన గంపలగూడెం, తిరువూరు. మండలాలకు మట్టి తరలి వెళ్తుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి లభివృద్ధి ముసుగులో మట్టిని తరలిస్తున్న ఆక్రమార్కులను కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ప్రభుత్వంలోఎక్కడవేసినగొంగళిఅక్కడే

ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-09-12-2024



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చిందరవందర గా ఉందని బిజెపి పార్టీ కార్యకర్తలు అంటున్నారు మగనూర్ మండల బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుడు కె. నరేందర్ మాట్లాడుతూ హామీల వర్షం కురిపిస్తూ ఇటు ప్రజలను, అటు రైతులను ఆశల పల్లకిలో ఊపుతుందే తప్ప నిర్ణయాల అమలు తీరు సరిగా లేదని విమర్శించారు. పంట బీమా, సన్నాళకు ప్రోత్సాహకం, పంటలకు బోనస్, పండ్ల తోటల పెంపకం లాంటి పథకాలు ఏజెన్సీ ప్రాంతాల్లో కంటికి కనిపించడం లేదని, రైతు ప్రభుత్వం అంటూనే మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మరుగున పడ్డాయని, అదేవిధంగా రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు 7500 రూపాయలను ప్రతి రైతుకు అందజేస్తామని ఎన్నికల హామీగా ప్రకటించి ఇంతవరకు రైతు భరోసా పథకం అమలు కాకపోగా, రైతు భరోసా పథకం మళ్లీ రబీ కి, సంక్రాంతి పండగ కంటే ముందు ఇస్తామని చెప్పి మళ్లీ ఇప్పుడు సంక్రాంతి పండుగ తర్వాత అంటూ వాయిదాలు వేస్తూ రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి పండుగకు ముందే రెండు వాయిదాల నగదు చెల్లింపులు ఎకరాకు 15 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమచేసి రవి పంటల ఖర్చులకు చేయూతనందించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కోరుట్ల కాంగ్రెస్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో జువ్వాడి భవన్ లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సూచనలతో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ శుభాకాంక్షలను తెలియజేస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆమెను "నిజమైన ఛాంపియన్" అని కొనియాడారు. ప్రజా జీవితంలో గాంధీ చేసిన కృషి లక్షలాది మందికి స్పూర్తినిచ్చిందని అన్నారు. అత్యధిక కాలం కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేసిన సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలు మరియు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్గా కొనసాగుతున్నారని ,ప్రజా జీవితంలో ఆమె చేసిన సహకారం మిలియన్ల మందికి స్పూర్తినిచ్చిందని,మహిళల సాధికారత, సామాజిక న్యాయం మరియు సమ్మిళిత వృద్ధిని కాంపియన్ చేయడం, ఆమె దృష్టి మిలియన్ల మంది అట్టడుగు ప్రజల అభ్యున్నతికి మరియు భారతదేశ సంక్షేమ రాజ్యాన్ని బలోపేతం చేయడానికి దారితీసిందని, కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, యూపీఏ ఛైర్పర్సన్గా ఆమె సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ మరియు ఆహార హక్కు నుండి విద్యా హక్కు మరియు సమాచార హక్కు వరకు-ఈ మైలురాయి చట్టాలు భారతదేశ రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక దృశ్యాన్ని పునర్నిర్మించాయని అన్నారు.

# సోనియమ్మ జన్మదిన వేడుకల్లో నూతన అధ్యక్షులు

గోపాల్ పేట్:-




మండలం లోని మన్ననూరు గ్రామం లో శ్రీమతి. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా గ్రామం లో సోనియా గాంధీ చిత్ర పటానికి పూల వేసి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా గోపాల్ పేట్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శశికాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ. ఆనాడు తెలంగాణ ప్రజల బాగు కోసం ఉద్యోగాలు ఉపాధి కోసం తెలంగా ఇచ్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ మాజీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రొయ్యల సత్యం, వెంకటయ్య,మదిలేటి, ఉషయా, గ్రామ యూత్ నాయకులు నవీన్, శివశంకర్ గౌడ్, మూర్తి,యది, రేకుల యాదగిరి, శివ, భూపతి, తదితరులు పాల్గొనడం జరిగింది

# చలి వాగు ప్రాజెక్టు క్రింద పంచరాయి భూములకు పట్టాలు ఇవ్వాలి

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 09






హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని కొప్పుల గ్రామంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు కూలి నాలి, వెట్టి చాకిరీ పనులు చేస్తూ బ్రతుకుతున్న దళితుల జీవన స్థితి గతు లను చూసిన నాటి ఇందిరమ్మ ప్రభుత్వం వారి దుర్భర మైన జీవితాల్లో మార్పు తేవాలానే దృఢ సంకల్పం తో గ్రామం లో బీడుగా ఉన్న చలివాగుప్రాజెక్టు ఆయకట్టు క్రింద వాగు ప్రక్క న సర్వే నంబర్ (624,669,699) గల భూమి సుమారు 62 ఎకరాల భూమిని 130 మంది దళితుల కు పంచగ అట్టి భూమిని చదును చేసి సేద్యంలోనికి తీసుకువచ్చి జీవనోపాధి కొనసాగిస్తూ మా కుటుంబాలను నెట్టుకోస్తున్నాము. కానీ సుమారుగా 40%ష్ట్ర% సంవత్సరాలనుండి మా భూమి కి మాకు ఎలాంటి హక్కులు లేకుండా పోయాయి. గతంలో ఎన్ని ప్రభుత్వాలకు మొర పెట్టుకున్నాను మమ్ములను పట్టించుకున్న పాపాన పోలె. కావున ఇప్పటి గవర్నమెంట్ పెద్ద లైన దళితుల మైన మాకు ఇచ్చినటువంటి భూములకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలకు మా దళిత రైతులను అర్హులను చేయాలని కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొప్పుల గ్రామ రైతులు మరియు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ ఉపాధ్యక్షులు రాజేందర్ మండల ప్రధాన కార్యదర్శి దళిత రైతు మామిడి రమేష్ ,గుర్రం సుధాకర్ ,కుమ్మరి కుమారస్వామి ,వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మామిడి కుమారస్వామి, కుమ్మరి మూగయా కనకం సురేందర్ ,జంగు శంకర్, మామిడి జంపయ్య, ఎర్రోళ్ల శంకర్, కనకం వెంకన్న, మామిడి కుమారస్వామి, మామిడి సురేష్, గుర్రం మల్లయ్య, మామిడి మొగిలి, మామిడి సమ్మయ్య, ఒంటేరు సంపత్, మామిడి రాజు, బొమ్మ కంటి బిక్షపతి, మామిడి భాస్కర్, కనకం తరుణ్, కనుకం రాజు, జన్ను సుజ్ఞాన, బోడోల్ల మమత ,బండారి రాధా, మామిడి కొమురయ్య, 100 మంది రైతులు పాల్గొని మెమోరండం సమర్పించడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ

మండల కేంద్రంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..
డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పెద్ద గేట్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తర్వాత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను రాష్ట్ర నలుమూలల కార్యకర్తలు ఒక పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.గత పాలకుల హయాంలో రాష్ట్ర ప్రజలు ఎన్నో గొసలు పడ్డారని తెలిపారు.రాష్ట్రంలో కవులు,కళాకారులు, మేధావులు,ప్రజా సంఘాలు అందరూ ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు.ఇప్పుడు రాష్ట్రంలో ప్రజలు సంపూర్ణమైన మెజారిటీని అందించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల కొరకు అలోచించేది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకలను పగడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్యశ్రీ, రైతులకు 2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేసి ఎన్నికలలో ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,జిల్లా నాయకులు రవీందర్ నాయక్,మాజీ ఎంపీపీ అంజలయ్య,మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్,ఎండీ.జలీల్,మాజీ ఎంపిటిసి ఆనందం,తుప్పలి వెంకటేశం, రామచంద్రయ్య,బాల్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు జంగయ్య,బాబు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, నరసయ్య,బొమ్మిరెడ్డి పల్లి మొగులయ్య,శ్రీనివాస్,నాగేష్,భరత్ రెడ్డి,కృష్ణయ్య,శివ,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చేతులమీదుగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కి మెమోరండంలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ:డిసెంబర్:09





తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గడిల శ్రీకాంత్ మరియు ప్రధాన కార్యదర్శి ఊసిరెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కబడి అసోసియేషన్ స్పోర్ట్స్ కోడ్ అనుసంధానంగా పనిచేస్తున్నటువంటి నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెంకట్రాం , మరియు కార్యవర్గ సభ్యులు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమోరెండమ్ లు ఇవ్వడం జరిగింది విషయం గత 40 సంవత్సరాలుగా కబడ్డీ అసోసియేషన్ నడుపుతున్నటువంటి సభ్యులను సుప్రీంకోర్టు ఏ కె ఎఫ్ ఐ స్పోర్ట్స్ కోర్టు ప్రకారం టూ టైమ్స్ కంటే ఎక్కువ రోజులు అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా కొనసాగడానికవీలు లేదు అని సుప్రీం కోర్ట్ ధర్మసనం తీర్పు ఇవ్వడం జరిగింది కావున ఇప్పటినుంచి గవర్నమెంట్ నిర్వహిస్తున్నటువంటి ఎలాంటి స్పోర్ట్స్ ఈవెంట్స్ కబడ్డీ సంబంధించిన సబ్ జూనియర్ జూనియర్ సీనియర్స్ కబడ్డీ క్రీడలను నిర్వహించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరడమైనది ఈ యొక్క కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తలారి యాదన్న , తెలంగాణ జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ ,బాలు ,వెలుగు శంకర్ లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొని మెమోరండం సమర్పించడం జరిగింది సమర్పించడం జరిగింది ఇట్టి విషయాన్ని డి ఎస్ డి ఓ కుంభం నర్సిరెడ్డికి కూడా మెమోరండం ఇవ్వడం జరిగింది

## ఎర్రబెల్లి తండాకు చెందిన భూక్య సమ్మయ్యను ఇంటి ఖాళీ స్థలం విడిచి వెళ్లాలంటూ బెదిరింపులు



ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘన్పూర్ /ప్రతినిధి

ఇంటి కాలి స్థలం విడిచి వెళ్లాలంటూ తమను తమ బంధువులను బెదిరింపులకు గురి చేస్తున్నారంటూ వేలేరు మండలం ఎర్రవెల్లి తండాకు చెందిన భూక్య సమ్మయ్య ఆదివారం మీడియాతో తన గోడు వెళ్ళబోసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే ఎర్రబెల్లి తండాకు చెందిన భూక్య సమ్మయ్యకు ఎర్రబెల్లి తండాలో ఇంటి ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలాన్ని తన బంధువైన భూక్య సమ్మయ్య తండ్రి లాల్ కు ఇంటి స్థలం లేనందున తాత్కాలిక ఇంటి నిర్మాణం చేసుకొని ఉండుటకు ఆ స్థలాన్ని ఇవ్వడం అయినది. ఆ భూమిని మాకు అమ్మండి లేదంటే కేసులు పెడతామంటూ పలుసార్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఏమైనా ఉంటే నాతో సంయమనంగా మాట్లాడాలి కానీ తమ కూతురుని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న భూక్య సమ్మయ్య తండ్రిలాల్ కుటుంబ సభ్యులను కేసులు పెడతామంటూ వేధింపులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. స్థానిక మాజీ వార్డ్ మెంబర్ బానోతు శారద మాట్లాడుతూ భూక్య సమ్మయ్య కూతురు మౌనిక మరణ విషయంలో భూక్య సమ్మయ్య న్యాయం జరగక ఆవేదన చెందుతున్నారని అతను ఉంటున్న ప్రస్తుత తాత్కాలిక ఇంటిని కాళీ చేయించాలని బెదిరింపులకు పాల్పడడం సమంజసమైన విషయం కాదని ఆ ఇల్లుకు ఎటువంటి నష్టము జరగలేదని దానికి సాక్ష్యం ఎర్రబెల్లి తండావాసులము మేమంతా ఉన్నామని అన్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయాలని పత్రికముఖంగా తమ గూడు వెల్లబోసుకున్నారు ఈ పత్రిక సమావేశంలో ఎర్రవెల్లి తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## మా పూర్వికులు చేసిన పుణ్యమే అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేసే అదృష్టం మాకు దక్కింది

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





సోమవారం నాడు అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణనసుదంటిక ఐలయ్య. రజితవందనపు చంద్రశేఖర్ - పద్మవెంకటేష్ కుమార్ సింధుజ కుమారుడు రిషన్ కుమార్ జన్మదినోత్సవం మద్ది లక్ష్మారెడ్డి (ఆర్ టి ఓ రిటర్డ్) సముద్రాల శేఖర్ - పల్లవికుమారుడు సరిణ్ కూతురు అద్వియకుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారుఅన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడతు భూమి మీదా ఉన్నా ప్రతి జీవి భగవంతునిపై భక్తి భావంతో ఉంటాయి కానీ మానవుడే స్వార్ధ ప్రయోజనాల కోసం వారి అవసరాల కోసం అబద్ధాలు ఆడుతూ బ్రతుకుచున్నారు కానీ భగవంతుడు ప్రతి ఒక్కరి నాటకాలను చూస్తూనే ఉంటాడు ప్రతి మానవుడు భగవంతునిపై నమ్మకం ఉంచి వారి న్యాయమైన కోరికలు కోరుకుంటే బాగుంటుంది తప్పకుండా ఆ కోరికలు భగవంతుడు నెరవేరుస్తారు మేము అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేయడం మా పూర్వికులు చేసుకున్న పుణ్యఫలమే అని భావిస్తున్నాము అన్నారుఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కుంటల శశికాంత్ బోరెం రాజశేఖర్ రెడ్డి ఉస్కగుల నాగరాజుగౌడ్ బోరేం దయాకర్ రెడ్డి పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ పాలమకుల అశోక్ దోర్నాల పాండు కడారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజా గొంతుక డిసెంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండలంలో మండల పాత్రికేయులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని,వారిని కఠినంగా శిక్షించాలని.మండల పాత్రికేయులు స్థానిక పోలీస్ స్టేషన్,తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది.సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తే గోప్యంతరం పాటించి క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సింది పోయి.అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులకు సమాచారం అందించిన వారిని బయట పెట్టడం ఎంతవరకు సమాజాసం అని కేవలం తాసిల్దార్,గిర్ధవర్ అధికారుల సమాచారం మేరకే మా మీద దాడి జరిగినట్లు సంబంధిత వ్యక్తులు తెలియజేశారని.ఇలాంటి విషయాలు తిరిగి పునరావృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది అని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి,మన తెలంగాణ పాత్రికేయులు శేషగిరి,వెలుగు పాత్రికేయులు శ్రీను, సాక్షి పాత్రికేయులు శివ,నవ తెలంగాణ పాత్రికేయులు సునీల్,వార్త పాత్రికేయులు మడివి రాము,సూర్య పాత్రికేయులు అడప సురేష్,సాగర్,బషీర్,ఈర్ల రామ్మోహన్,ఈశ్వర్ గడ్డం ఉదయ్ సున్నం ప్రసాద్ కారం వెంకటేష్,పవన్,బోస్,గడ్డం వెంకటేష్ తదితర మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయమా... రాజకీయ పతనమా కాంగ్రెస్ ఆలోచించుకోవాలి

ఎమ్మార్పీఎస్.... ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్







ఎస్సీ వర్గీకరణ అమలు చేసి కాంగ్రెస్ తన చిత్తశుద్ధిని చాటుకోవాలి.ఏమార్పీస్ జాతీయనాయకులు ఏపూరి వేంకటేశ్వర రావు మాదిగ తెలంగాణలో మరో భారీ ఉద్యమానికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సిద్ధమయ్యారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలిరాష్ట్రం తెలంగాణే అవుతుందంటూ అసెంబ్లీ సమావేశాల్లో మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.ఆ మాటను పూర్తిగా విస్మరించారంటూ తీవ్ర స్థాయిలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరావు మండిపడ్డారు. బోనకల్ మండల%శీ% జానకీపురం గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఎస్పీ నాయకులు తూరుగంటి అంజయ్య మాదిగ మాట్లాడుతు మాట ఇచ్చి నమ్మక ద్రోహం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ మీద మరో ఉద్యమానికి సిద్ధం కావాలంటూ ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇసనపల్లి అశోక్ మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల ఉద్యమం చేసి మందా కృష్ణ మాదిగ పోరాట ఫలితంగా సుప్రీం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టంగా రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీర్పునిస్తే దానిని రాష్ట్రాలు అమలుపరచకపోవడం బాధాకరమని అన్నారు. పరీక్షల నిర్వహణ కానీ. అన్ని నోటిఫికేషన్లలో గానీ.. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట ఇచ్చారని.. దాన్ని కూడా ఆయన విస్మరించినట్టు చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగల పొట్ట కొట్టిందని దుయ్యబట్టారు. ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు చూరగంటి అంజి మాట్లాడుతూ తెలంగాణలో 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి. అక్టోబర్ 9న ఎల్బీస్టేడియంలో నియామక పత్రాలు అందించారని అశోక్ గుర్తు చేశారు. అయితే. ఆగస్టు 1వ తేదీనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిందన్నారు. అయితే అంతకుముందున్న నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్. అది అమలు చేయకుండానే నియామక పత్రాలు అందజేశారని మండిపడ్డారు. ఇది మాదిగ బిడ్డల పొట్ట కొట్టినట్టు కాదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటీ సునీల్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల అమలులో పంజాబ్ తమిళనాడు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. రిజర్వేషన్లు అమలుపరచని యెడల మరో ఉద్యమానికి మాదిగ జాతి బిడ్డలంతా సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా బలవంతపు నరసింహారావు అధికార ప్రతినిధిగా మాగి ముఖేష్ ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరి కిరణ్ ఉపాధ్యక్షులుగా తోటపల్లి శ్రీను తాళ్లూరి ప్రకాష్ కార్యదర్శులుగా పాటిబండ్ల నవీన్ కారుమంచి వెంకటకృష్ణాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇసనేపల్లి అశోక్ మాదిగ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ జిల్లా నాయకులు కోట హనుమంత రావు మాదిగ చిలక నాగరాజు మాదిగ మందా అశోక్ మాదిగ తాటికొండ వెంకటరత్నం మాదిగ తోటపల్లి చిన్న సైదులు,మాజీ సర్పంచ్ తోటపల్లి సల్మాన్ ఇతర ముఖ్య నాయకులూ ఆయా గ్రామాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వలిగొండ డిసెంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో సోమవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు వలిగొండ పోలీసులు దాడి నిర్వహించి పట్టుకున్నారు. వేములకొండ కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ షేక్ రోహిత్, ట్రాక్టర్ ఓనర్ మంటపల్లి రమేష్ గా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### తెలంగాణ ఇచ్చిన తల్లి మన సోనియమ్మ...





ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి, జై సోనియా గాంధీ ,జై రేవంత్ రెడ్డి, జై కొమ్మూరి ప్రతాపరెడ్డి అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆమెను "నిజమైన ఛాంపియన్" అని కొనియాడారు. ప్రజా జీవితంలో సోనియా గాంధీ చేసిన కృషి లక్షలాది మందికి స్ఫూర్తి నిచ్చిందని అన్నారు.అత్యధిక కాలం కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేసిన సోనియా గాంధీ రాజ్యసభ సభ్యురాలు మరియు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారని ,ప్రజా జీవితంలో ఆమె చేసిన సహకారం మిలియన్ల మందికి స్ఫూర్తి నిచ్చిందని,మహిళల సాధికారత, సామాజిక న్యాయం , ఆమె దృష్టి మిలియన్ల మంది అట్టడుగు ప్రజల అభ్యున్నతికి మరియు భారతదేశ సంక్షేమ రాజ్యాన్ని బలోపేతం చేయడానికి దారి తీసిందని, కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, యూపీఏ ఛైర్ పర్సన్‌గా ఆమె సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని, ఆహార హక్కు నుండి విద్యా హక్కు మరియు సమాచార హక్కు వరకు–ఈ మైలురాయి చట్టాలు భారత దేశ రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక దృశ్యాన్ని పునర్నిర్మించాయని అన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, పిన్నింటి నారాయణరెడ్డి, ఆముదల మల్లారెడ్డి ,అల్వాల ఎల్లయ్య, చెరుకురి శ్రీనివాస్ ,నిమ్మ కరుణాకర్ రెడ్డి ,అంబాలా ఆగయ్య గౌడ్, దిడిగా రమేష్ ,తిరుపతిరెడ్డి, గుర్రపు బాలరాజు, అక్కిరెడ్డి శ్రీధర్, నల్ల మహేందర్, గణపురం నాగేష్, బోయిని కొండ స్వామి, పిన్నింటి బాపు రెడ్డి, అంజి గౌడ్, దేవరకొండ రమేష్, వద్దిఎల్లయ్య, మేకల ఉపేందర్ రెడ్డి, సిరిపాటి రామదాసు, చింతల కర్ణాకర్, అఖిల్ మాల ,అభి, మహిళా నాయకురాలు నీల కృష్ణవేణి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల ఆకాంక్ష నెరవేర్చిన మాతృమూర్తి.సోనియా గాంధీ

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



తెలంగాణ యావత్ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బస్ స్టాప్ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుశ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ఆమెకు పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేయడం జరిగినదఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కౌన్సిలర్స్ బండమీది మల్లేష్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బొడిగె బాలకృష్ణ,మరియు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు భార్గవ్,షాదిఖానా చైర్మన్ ఎం డి కరీం,బొబ్బిళ్ళ మురళి,మొగుదాల రమేష్, బొంగు జంగయ్య,చింతల సాయిలు, ఆవుల యేసు, చెరుకు లింగస్వామి,ఎజాస్,ఎర్ర లింగస్వామి, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కమిటీకి నగదు అందజేత

గోపాల్ పేట:– మండల కేంద్రంలోని నూతన అయ్యప్ప కమిటీ ఏర్పాటుకు అయ్యప్ప స్వాములు శాశ్వత సభ్యత్వ నమోదు కు నగదు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు కర్ణాకర్ శివ మహేష్ యాదగిరి ఐలవోని మహేష్ లు 15 వేల రూపాయల చొప్పున నూతన అయ్యప్ప కమిటీ శాశ్వత నమోదుకు వీరు కలిసి 75 వేల ఎనిమిది వందల రూపాయలను గురు స్వాములు కాశుపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు భవన్. శివరాజు. మెకానిక్ యాదగిరి. మేస్త్రి సాయిబాబు. చెల్లపుశివ. సింగోటం రాములు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..,


ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :




ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ,, సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదని, ఎన్నో త్యాగాలకు సిద్ధపడి తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ కె దక్కుతుందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని మన పెద్దపల్లి నియోజకవర్గం ముద్దుబిడ్డ ఎమ్మెల్యే విజయ రమణారావు అభివృద్ధిలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గానికి కేవలం ఒక్క సంవత్సర కాలంలోనే 1000 కోట్లు తీసుకువచ్చిన ఘనత మన ఎమ్మెల్యే కె దక్కుతుందని. తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన తల్లి సోనియాగాంధీని తెలంగాణ ప్రజలు మరిచిపోరని వారన్నారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాజీ సర్పంచ్,,దొండపాటి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రాజన్న, అంకం రమేష్, పడాల రాజు, మాజీ ఎంపిటిసిలు బోడకుంట శంకర్ సప్పరి సారమ్మ రాజయ్య రావిడి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగొని శ్రీనివాస్ గౌడ్, వంగ శ్రీనివాస్,రెడ్డి రజనీకాంత్, వంగ రవీందర్, సిరిసెట్టి రాహుల్, సాంబమూర్తి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన పీ ఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 09 (ప్రజాగొంతుక ) : శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, భారతి నగర్ (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా మంజూరైన రూ.59,06,844 ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి చెక్కుల రూపేణా %ఖాజ% చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, చాంద్ పాషా, ఓ. వెంకటేష్, రజినీకాంత్, తిరుపతి, జాకీర్, పవన్ గౌడ్, నరేందర్ బల్లా, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 09 (ప్రజాగొంతుక ): సోనియా గాంధీ జన్మదినంను పురస్కరించుకుని ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని సురభి కాలనీ ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో %ణూజ-ాచీూ×చీజు% వారు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో %ావీజ% చైర్మెన్ బస్వరాజ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, స్కూల్ హెచ్ఎం పాండురంగ రెడ్డి, దేవదాస్, అశ్రఫ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, జయకృష్ణ, సుధారాణి, కుమారి, %ణూజ-ాచీూ×చీజు% జనరల్ మేనేజర్ వంశీ, ప్రోగ్రాం మేనేజర్ గౌతమ్ కుమార్, విద్యార్థులు వారి తల్లితండ్రులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 09 (ప్రజాగొంతుక) : సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై సోనియమ్మ నినాదాలు చేశారు.వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ రావు, జెరిపేటి రాంచందర్, రఘుపతి రెడ్డి, ఊరిటీ వెంకట్ రావు, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్ రాజ్, లింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు మరేలా శ్రీనివాస్, గఫూర్, విష్ణువర్ధన్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ అజీముద్దీన్, కాటికే రాజేందర్, నర్సింహ గౌడ్, అయాజ్ ఖాన్, శివ కుమార్, సుదర్శన్, శివ కుమార్ ఆశీల, కృష్ణ, చిన్న, గోపాల్ , అశోక్, సుధాకర్, నర్సింహ, శ్రీహరి గౌడ్, కార్తీక్ గౌడ్, పద్మ రావు, రవి కుమార్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, దిలీప్, సాయి కిషోర్ ముదిరాజ్, హనీఫ్, రషీద్, కుమార్ యాదవ్, మౌలానా, యాదయ్య, వెంకట్ నారాయణ, చందానగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, లింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేందర్ కొడిచర్ల, హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షుడు జెరిపేటి రాజేష్, మహిళలు పార్వతి, తస్వీర్, జయ, శాంత, లలిత, పద్మ, విజయలక్ష్మి, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని జీలకుంట ప్రజల మొర...

## - ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :జీలకుంట గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 563 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పైన జీలకుంట గ్రామ ప్రజలు అందరు కలిసి జిల్లా కలెక్టర్ కి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే పెద్దపల్లి ఆర్డీవో కి ఫిర్యాదు చేస్తూ మా గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాల పైన పూర్తి స్థాయిల సర్వే చేపించి,అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిందిగా గ్రామస్తులందరూ జిల్లా కలెక్టర్ కి ఆర్డిఓ కి విన్నపం చేయడం జరిగింది కానీ గతంలో చాలాసార్లు మండల తాసిల్దార్ కి జిల్లా కలెక్టర్ కి తర్వాత మిగతా రెవెన్యూ అధికారులకు ఇట్టి విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన విధంగా పరిష్కారం దొరకకపోవడం వల్ల మరొకసారి జిల్లా కలెక్టర్ కలిసి ఈ సమస్య పరిష్కారం కోసం సర్వేను పంపించి అనుమతి లేనటువంటి అక్రమ కట్టలను కూల్చివేయడంతో పాటు ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి కార్యదర్శి జారు చేసినటువంటి అనుమతులను రద్దుపరిచే విధంగా తగిన ఆదేశాలు జారీ చేయాల్సిందిగా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ని వేడుకోవడం జరిగింది అలాగే ప్రభుత్వ భూమిలో ఓ కుటుంబానికి,ఎటువంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదు అని చెప్పి గ్రామస్తులు ముక్తకంఠంతో కలెక్టర్ కి విన్నపం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలకుంట ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

